# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు　　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 17 నవంబర్ 2024

Digital Edition


## ఆడవాళ్లకే కాదు.. ఇక మగవాళ్లకు ఉచిత బస్సు..





ప్రజా గొంతుక డెస్క్ మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు అటు కర్ణాటక, ఇటు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు మినహా మిగతా అన్నింటిలోనూ మహిళలు ఆధార్ కార్డు చూపిస్తే చాలు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. అయితే మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రతిపక్షాలు రకరకాల విమర్శలు చేస్తున్నాయి. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వాలు వెనకడుగు వేయడం లేదు. ప్రతి నెల మహాలక్ష్మి పథకానికి సంబంధించిన రాయితీ నగదును ఆర్టీసీ ప్రభుత్వాలు బదలాయిస్తున్నాయి.. అయితే మహాలక్ష్మి పథకంపై పురుషులు రకరకాల విమర్శలు చేస్తున్నారు. ” మహాలక్ష్మి పథకం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. కూర్చోవడానికి సీట్లలో ఖాళీ ఉండటం లేదు. టికెట్ కొనుగోలు చేసి నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇది చాలా ఇబ్బందికరంగా ఉంది. ప్రభుత్వాలు ఈ పథకంపై పునరాలోచన చేయాలని” సామాజిక మాధ్యమాల వేదికలుగా పురుషులు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఆటో డ్రైవర్లు కూడా మహాలక్ష్మి పథకాన్ని నిరసిస్తున్నారు. ఆ పథకం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. మహాలక్ష్మి పథకానికి నాంది పలికిన కర్ణాటక రాష్ట్రంలో.. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ సంచలన ప్రకటన చేశారు. ఇకపై పురుషులకు కూడా ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తామని ఇటీవల ప్రకటించారు. ఇది కర్ణాటక రాష్ట్రంలో సంచలనంగా మారింది. దీనిని కొంతమంది స్వాగతిస్తుండగా.. మరి కొంతమంది వ్యతిరేకిస్తున్నారు..” ఉచిత పథకాల వల్ల ప్రజలు సోమరులుగా మారిపోయారు. ఇలానే ఉచితాలు ప్రకటించుకుంటూ వెళ్తే భవిష్యత్తు కాలంలో ఆర్థికంగా ఇబ్బంది పడాల్సి ఉంటుంది. ఇప్పటికే అనేక రాయితీలు ప్రజలను సోమరిపోతులుగా మార్చేశాయి. ఒకప్పుడు వెనిజులా దేశంలో అధికారంలోకి రావడానికి అక్కడి పార్టీలు ఇలానే ఉచితాలు అమలు చేశాయి. ఫలితంగా ఇప్పుడు ఆ దేశం ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది పడుతోంది. కరెన్సీ రేటు డాలర్ విలువతో పోల్చితే దారుణంగా పడిపోయింది. దీంతో అక్కడి ప్రభుత్వం ప్రైవేటైజేషన్ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రకారం చూసుకుంటే అక్కడ ప్రతి సౌకర్యం ప్రజలకు డబ్బు ఖర్చు చేస్తేనే అందుబాటులోకి వస్తుంది. ఒకప్పుడు ఉచితాలు అందుకున్న ప్రజలు.. ఇప్పుడు డబ్బు ఖర్చు చేస్తున్నారు. దీనిని బట్టి ఉచితాలు ఎంతటి దారుణ పరిస్థితులకు కారణమవుతాయో అర్థం చేసుకోవచ్చు..




## ఇది వీరులను కన్న నేల. నీలాంటివాళ్లకు భయపడదు

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా.. డేగ్లూర్ బహిరంగ సభకు పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.ప్రధాని మోదీ అధికారం చేపట్టిన తర్వాత.. జమ్ము కాశ్మీర్ లో శాంతి కనిపిస్తుందని, అద్భుత అయోధ్య నిర్మాణం సాధ్యమైందని, నలువైపుల నూతన రోడ్ల నిర్మాణమవుతున్నాయంటూ ప్రశంసించారు. మరోవైపు.. బీజేపీ హాయలోనే దేశంలోని రైతులు, పారిశ్రామిక వేత్తలకు అందుతున్న ప్రయోజనాల్ని ప్రస్తావించారు.తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మహాయుతి కూటమి తరపున పవన్ కళ్యాణ్ ప్రచారం నిర్వహించారు. సభకు హాజరైన శ్రేణుల్లో ఉత్సాహం నింపిన పవన్.. చాలా వరకు హిందీ, మరాఠాలో ప్రసంగించారు. అక్కడి ప్రజలకు రాష్ట్రంలో మహాయుతి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు.మహారాష్ట్ర లక్షకోట్ల ఆర్థిక వ్యవస్థ కోసం మహాయుతి కూటమి ప్రయత్నిస్తోందన్న పవన్ కళ్యాణ్.. అందుకు మద్ధతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడేటప్పుడు.. ప్రజలంతా సినిమాల కోసం నినాదాలు చేయగా.. సున్నితంగా ఆ విషయాన్ని ఎన్నికల వైపు మరల్చారు. సినిమాల్లో పోరాటాలు చేయడం, గొడవలు పడడం చాలా సులువని.. కానీ నిజ జీవితంలో ధర్మం కోసం గొడవపడడం చాలా కష్టమన్నారు. ఏ హిందువు గుండెల్లో రామ నామం లేకుండా ఎలా ఉంటుందన్నారు. అందుకే.. ప్రతీ ఒక్కరిలో రామనామాన్ని జపిస్తూ, ధర్మం వైపు నిలబడాలని అభ్యర్థించారు.ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో పాల్గొని.. 15 నిముషాలు పోలీసు పక్కకు తప్పుకుంటే హిందువుల అంతు చూస్తామంటూ ఓవైసీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందించారు. ఎవడో.. హైదరాబాద్ నుంచి వచ్చి 15 నిముషాలు చాలు అనే వాళ్లకు బలమైన సమాధానం చెప్పాలంటూ పిలుపునిచ్చారు.




## మండల పూజ కోసం తెరుచుకున్న శబరిమల అయ్యప్ప ఆలయం

ప్రజా గొంతుక డెస్క్ శబరమలలో ఇవాళ అయ్యప్ప ఆలయాన్ని తెరిచారు. వేల సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి ఆలయ ద్వారాలను తెరిచారు.శబరిమల అయ్యప్పకు చెందిన మండల పూజా సీజన్ ప్రారంభమైంది. ఇవాళ అయ్యప్ప ఆలయాన్ని తెరిచారు. వేల సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి ఆలయ ద్వారాలను తెరిచారు. తలుపులు తీయగానే.. శరణం అయ్యప్ప అంటూ శబరిమల ఊగిపోయింది. శుక్రవారం నుంచే సన్నిధానంకు భక్తుల రాక మొదలైంది. వర్చువల్ క్యూ విధానం ద్వారా శనివారం 70 వేల మంది భక్తులు బుకింగ్ చేసుకున్నారు. స్పాట్ బుకింగ్ల ద్వారా మరో 10 వేల మంది బుక్ చేసుకునే అవకాశం ఉన్నది.అయ్యప్ప స్వామి ఆలయాన్ని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3గంటల వరకు మూసివేయనున్నారు. ఆ తర్వాత రాత్రి 11గంటల వరకు దర్శనం ఉంటుంది. ప్రతి రోజు నెయ్యి అభిషేకం తెల్లవారుజామున 3.30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. ఉదయం 7.30 నిమిషాలకు ఉషా పూజ ఉంటుంది. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఉచ్చ పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నిమిషాలకు దీపారాధాన ఉంటుంది. రాత్రి 9.30 నిమిషాలకు అతజాపూజ నిర్వహిస్తారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో దర్శన సమయాన్ని రోజుకు 18 గంటలకు పెంచారు.

మండల పూజ సీజన్ సందర్భంగా తొలి రెండు వారాల పాటు వర్చువల్ క్యూ బుకింగ్ ఫుల్ అయ్యింది. 14 రోజుల వరకు బుకింగ్ ఖాళీ లేదు. నవంబర్ 30వ తేదీ కోసం ఆరు వేల స్లాట్లు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. ప్రతి రోజు వర్చువల్ క్యూ బుకింగ్ ద్వారా 70 వేల మంది దర్శనం చేసుకోనున్నారు. పంపా, ఎరుమేలి, సాత్రం వద్ద స్పాట్ బుకింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పంపా స్పాట్ బుకింగ్ సెంటర్ వద్ద భారీగా జనం ఉన్నట్లు తెలుస్తోంది.

## దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో ప్రారంభం

ప్రజా గొంతుక డెస్క్ దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపోను దిల్లీలో ప్రారంభించారు.దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో ను రాష్ట్ర రవాణా మంత్రి కైలాశ్ గహ్లోత్ ఢిల్లీలో ప్రారంభించారు.దిల్లీలోని సరోజిని నగర్ లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అంతా మహిళలే అని..దీని కోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు.అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళలు రవాణా రంగంలోనూ తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో ఈ డిపోను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలామంది మహిళలు బస్ కండక్టర్లుగా, ఇతర సిబ్బందిగా తమ సేవలు అందిస్తున్నారని.. ఇకపై డ్రైవర్లుగానూ తమ ప్రతిభను చాటుకుంటారని అన్నారు. దేశంలో ఇది ఒక కొత్త ట్రెండ్ను సెట్ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపోను ప్రారంభించడం మంచిదే అయినా.. ప్రస్తుతం రవాణా రంగంలో పని చేస్తున్న తమకు



సరైన సౌకర్యాలు లేవని మహిళా ఉద్యోగులు మంత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఫిక్స్ జీతం, పర్మినెంట్ ఉద్యోగాలకు మంత్రి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులకు హాజరు కావాలంటే ఉదయం 6 గంటలకే ఇళ్ల నుంచి బయల్దేరి.. కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలని.. అయినా ఒక్కోసారి సమయానికి పని ప్రదేశానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడిన మంత్రి కైలాశ్ గహ్లోత్ వారి డిమాండ్లు నెరవేరుస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఒట్లు వేసి దేవుని సైతం మోసం చేసిన ముఖ్యమంత్రి



ప్రజా గొంతుక డెస్క్ రుణమాఫీ విషయంలో దేవుళ్లను కూడా వదలకుండా ఏ దేవుని దగ్గరకు పోతే అక్కడ ఒట్లు వేసి వారిని సైతం మోసం చేసిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నేత మాల్యాద్రి నాయుడు, ఇతర నాయకులు గులాబీ గూటికి చేరారు. వీరందరికి తెలంగాణ భవన్లో కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తా అన్నారని . దాని కోసం రాష్ట్ర రైతాంగం ఎదురుచూస్తోందని రేవంత్ కు గుర్తు చేశారు కెటిఆర్. మూడు పంటలకు రైతు భరోసా ఎక్కడ పోయిందని, వానాకాలం రైతుబంధు ఇంకా ఖాతాల్లో పడలేదని దెప్పిపొడిచారు..డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మాటిచ్చి తప్పావన ఇక ఆ తర్వాత ఏ దేవుడి వద్దకు వెళ్తే.. అక్కడ ఒట్లు. నిన్న దేవుళ్లందరూ మీటింగ్ పెట్టుకున్నారట.. వీడు ఎక్కడ దొరికింద్రా నాయానా.. మనకు ఏడ కనబడి 5 అడ ఒట్లు వేస్తున్నాడని అనుకున్నారంట. మనషులను మోసం చేసిన వారు ఉన్నారు. దేవుళ్లను మోసం చేసిన తొలి వ్యక్తి ఈయనే. పంద్రాగస్ట్ లోపు రుణమాఫీ అంటివి. ఎగిరెగిరిపడితివి. హరీష్ రావుతో సవాల్ చేస్తివి. ఇప్పుడు ఏమైంది? మరి ఏడ పోయింది.డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మాటిచ్చి తప్పావు. ఇక ఆ తర్వాత ఏ దేవుడి వద్దకు వెళ్తే.. అక్కడ ఒట్లు. నిన్న దేవుళ్లందరూ మీటింగ్ పెట్టుకున్నారట.. వీడు ఎక్కడ దొరికింద్రా నాయానా.. మనకు ఏడ కనబడితే అడ ఒట్లు వేస్తున్నాడని అనుకున్నారంట. మనషులను మోసం చేసిన వారు ఉన్నారు. దేవుళ్లను మోసం చేసిన తొలి వ్యక్తి ఈయనే. పంద్రాగస్ట్ లోపు రుణమాఫీ అంటివి. ఎగిరెగిరిపడితివి. హరీష్ రావుతో సవాల్ చేస్తివి. ఇప్పుడు ఏమైంది? మరి ఏడ పోయింది రుణమాఫీ.. జేపీ దర్గా వద్ద కూడా ఒట్టు పెడితివి. నీ ఒట్లకు మెదక్ చర్చిలో ఏసుక్రీస్తు కూడా బాధపడుతున్నాడు అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.సీఎం రేవంత్ రెడ్డికి కొన్ని సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నాయన్నారు. ఎత్తైన కుర్చీలు వేసుకుని కూర్చుంటున్నారని, . లేదంటే రెండు కుర్చీలు వేసుకుని కూర్చుంటున్నారని వివరించారు. ఎత్తయిన కుర్చీలో కూర్చొంటే పెద్దోడివి అయిపోవు రేవంత్ రెడ్డి. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవాలి అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు.

# టీ.జే.ఎం.యు నూతన కమిటీ ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఐ.ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం,తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఆధ్వర్యములో క్రితంలో వేసిన కమిటీ లో మార్పులు చేర్పులు చేయడం జరిగింది.రాష్ట్రములో జిల్లాలో పదవి బాధ్యతలు పొందిన కొందరు యూనియన్ లో ఎలాంటి కార్యక్రమములు నిర్వహించని వారు కొందరు యూనియన్ పై వ్యతిరేక కార్యక్రమములు చేసిన వారు కొందరు మరి కొందరు. మౌనమే సమాధానం అని పని చేయకుండా ఉన్నవారిని క్రమశిక్షణ చర్యలు క్రింద తొలగించి కొత్త వారికి అవకాశం ఇవ్వడం జరిగింది. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర కమిటీ.ఐ ప్రభాకర్ యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సెల్ 7013958751.ఎస్ సురేష్ యాదవ్ ఉపాధ్యక్షులు సెల్ 8919431909.ఎస్ ప్రశాంత్ స్టేట్ సెక్రటరీ సెల్ 6300113068.వి.సుదర్శన చారి జాయింట్ సెక్రటరీ సెల్ 9949196192.కె రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సెల్ 6304834192.ఎస్ ప్రవీణ్ భద్రాద్రి,ములుగు,వరంగల్ జిల్లాల ఇంచార్జీ సెల్ 9533111279.తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.శంకర్ జిల్లా అధ్యక్షులు.జే.ఫాల్గుణ వర్కింగ్ ప్రెసిడెంట్.కె.బాల కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు.జే.సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు.సి.హెచ్.సతీష్ జిల్లాసెక్రటరీ.టి.రామ నరసింహారావు జిల్లా జాయింట్ సెక్రటరీ.బి.సాయి బాబా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ.జి.వెంకటేశ్వర్లు జిల్లా ఎక్స్ క్యూటివ్ మెంబర్.టి.నరసింహారావు జిల్లా ఎక్స్ క్యూటివ్ నెంబర్.కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షుడు సి హెచ్ ప్రేమ్ కుమార్ ,పినపాక నియోజకవర్గం అధ్యక్షులు సి హెచ్.వెంకన్న పినపాక నియోజకవర్గం సెక్రటరీ కుర్స రవి.అశ్వారావుపేట నియోజకవర్గం సెక్రటరీ పి విజయ్.కె రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ

ప్రజాస్వామ్యంలో నాల్గవ పిల్లర్ గా పత్రిక రంగాన్ని పిలుస్తారు స్వేచ్ఛగా,బాధ్యతాయుతమైన,న్యాయంగా పత్రికా సంస్థలను నడిపించే వ్యక్తులకు అందులో నిబద్ధతతో పని చేసే కార్మికులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు.... మీ శాయంపేట మండల రిపోర్టర్ తుడుం రాజు ప్రజా గొంతుక న్యూస్




## తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి శక్తి పీఠం శ్రీ బగలాముఖి ఆలయం.



శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్ 16 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి శక్తిపీఠం శ్రీ బగలాముఖి ఆలయం, ఆలయ పూజారి శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ చేతుల మీదుగా ఆలయ నిర్మాణం చేపట్టారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ శక్తిపీఠంలో శ్రీ బగలాముఖి అమ్మవారికి నిత్య పూజలు కొనసాగిస్తున్నారు. ప్రతి అమావాస్య పౌర్ణమి రోజు అమ్మవారికి,అభిషేకాలు, అర్చన కార్యక్రమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని, ప్రతి అమావాస్య పౌర్ణమి రోజున ఆలయానికి వచ్చే భక్తులకు అన్న వితరణ కార్యక్రమం ఉంటుందని, ఆలయ ప్రధాన పూజారి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ తెలిపారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల అంబేద్కర్ నగర్ కు చెందిన కొడిపె రాము స్వాతి (రోజువారీ కూలీలు) దంపతుల కుమారుడైన ధనుష్ (వయస్సు - 4 సం") కు డెంగ్యూ వ్యాధి సోకి, బ్రెయిన్ లో ఇన్ఫెక్షన్ రావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందిస్తున్నారు.ఆసుపత్రి ఖర్చులు, ప్రతీరోజూ వాడాల్సిన మందులు విపరీతంగా ఉండడం, రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిల్లో.ఆర్థిక సహాయం కోసం మీకోసం మేమున్నాం సంస్థను ఆశ్రయించడం జరిగింది.ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి మీకోసం మేమున్నాం టీం తరఫున ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, పలువురు దాతల నుంచి సేకరించిన 20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలను) ఈరోజు ఉదయం 11 గంటలకు కుర్సం బాబూరావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరో వచ్చి సహాయం అందిస్తారని చూడకుండా, మనమే తలా ఓ చేయి వేస్తే ఎంతటి కష్టాన్నైనా అవలీలగా అధిగమించ వచ్చని, అందులో భాగంగానే ఈ ఫండ్ రైజింగ్ కాన్సెప్ట్ ను తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని అరవింద్, దొడ్డి సూరిబాబు,దొడ్డ ప్రభుదాస్,నగేష్ శెట్టి,కవ్వాల రాము,కోల్లపూడి సందీప్, శ్యామల అశోక్,పంజా రాజు,కట్టా అమ్మాజి తదితరులు పాల్గొన్నారు.

## వంశీ మహివర్తన్ గోల్డ్ వర్క్స్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్: 16





శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంవెంగన్నగూడెం నందు..కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగామహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంశుక్రవారం తేది :15 - 11 - 2024 నాడు ఉదయం10గం నుండి ప్రారంభంఅన్న ప్రసాద దాత :ప్రొ తాళ్ళపాక బాలక్రిష్ణ ఆచారి (బాలు)వంశీ మహివర్తన్ గోల్డ్.వర్క్సమా వద్ద : వెండి, బంగారు ఆభరణములు గ్యారంటీగా తయారు చేసి ఇవ్వబడును.1916మార్క్ ఆభరణములు మాప్రత్యేకత.చెరువుగట్టు ఎల్లమ్మ తల్లి బిల్లలు బేడీలు, పిక్కతాయితలు లభించును. మెయిన్ సెంటర్ మిర్యాలగూడ రోడ్, హాలియా, నల్లగొండ జిల్లా, తెలంగాణ

# దరఖాస్తుల ఆహ్వానం.

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)

పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం, తెలంగాణ పారా మెడికల్ బోర్డు సెక్రటరీ నోటిఫికేషన్ అనుగుణంగా మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్తీసియా టెక్నీషియన్ కోర్సులకు ప్రవేశానికి గాను అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రవీందర్ శనివారంలి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల సమర్పనకు ఈ నెల 20న చివరి తేదీ అని తెలిపారు,మరిన్ని వివరాలకు ప్రభుత్వ వైద్య కళాశాల మెదక్ నందు సంప్రదించాలన్నారు.

## విదేశాలలో ఉన్నత చదువుల కొరకు అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకోవాలి. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జమ్లా నాయక్.

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విదేశాలలో ఉన్నత చదువులు అభ్యసించేందుకు ఈ నెల 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఐ.ఈ.ఎల్.టి.ఎస్., జి.ఆర్.ఈ., టి.ఓ.ఈ.ఎఫ్.ఎల్. పరీక్షలకు మైనరిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్ ఉచిత కోచింగ్ అందిస్తున్నందున జిల్లాలోని అర్హత కలిగిన మైనారిటీస్ (ముస్లిం,క్రిస్టియన్,సిక్కు,జైన్, బౌద్ధ, పార్సీ) అభ్యర్థులు విద్యాపత్రాల జిరాక్స్ కాపీలు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డ్ లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు,తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, 3వ అంతస్తు, జామియా నిజామియా కాంప్లెక్స్, గుంఫౌండరీ, అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లను చేసుకోవచ్చున్నారు,ఇతర వివరాల కొరకు 040-23236112 సెల్ నెంబర్ కానీ, ఈ మెయిల్ %ఒఅతీవఫశీతీఎంఏఎఏషవశ్రీఖఅస్త్రుఖఏస్త్రఖఅశ్రీ.ఒశీఎ% ద్వారా సంప్రదించ వచ్చునన్నారు,అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఆ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

# వరంగల్ ఏసీపీ నీ కలిసిన జిల్లా పద్మశాలి సంఘం నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

జిల్లా పద్మశాలి సంఘం కార్తీక వనభోజనాల ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు వరంగల్ ఎసిపి గారిని మట్టేవాడలో కలవడం జరిగింది. ప్రతి సం.రం కార్తీక మాసంలో పద్మశాలి కార్తీక వనభోజనాల కార్యక్రమం ఖిలా వరంగల్ కోట వాకింగ్ గ్రౌండ్ లో గత. 10 సం.రాలుగా ఏర్పాటు చేసిన దానిలో భాగంగా ఈ నెల 24/11/2024 ఆదివారం రోజున వనభోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పూజా, మరియూ సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథులకు సన్మాన కార్యక్రమాలు, ప్రముఖ పద్మశాలి సినీ ప్రముఖుల చే ఆటా పాటా కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ సుమారుగా 5 వేల మందికి ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పద్మశాలి రాజకీయ ప్రముఖులు మంత్రివర్యులు, మేయర్, జాతీయ పద్మశాలి సంఘం, రాష్ట్ర పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు హాజరు అవుతారు కావున మీటింగ్ పరిమిషన్ ఇవ్వగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వద్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్, పట్టణ అధ్యక్షులు దేవులపెల్లి మూర్తి, ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, సిటి వైస్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత, బైరి శ్యామ్, నరేష్ చంద్ర భరత్, చిలువేరు రాజేందర్, మండల శంకర్, తుమ్మ రమేష్, కూచన క్రాంతి, గజ్జెల ఓంకార్, బైరీ మురళీ కృష్ణ, బంద వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు సాఫీగా సాగేలా ప్రజాప్రభుత్వం చర్యలు.. చేపట్టాలి



హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్ఎుడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం:నవంబర్:16

ప్రతీ ఉమ్మడి జిల్లాకో ప్రత్యేక అధికారిగా ఐఏఎస్ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సమర్థంగా అమలుచేసేందుకు ప్రతీ ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక ఐఏఎస్ నియామకం ప్రత్యేక అధికారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలోవెళ్లి పరిశీలించాలి సమస్యను వెంటనే పరిష్కరించాలి. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని జిల్లాల్లోకొనుగోళ్లు చేపట్టాలి

# దళారులను నమ్మి మోసపోకండి



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధరను పొందండి సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోలుసని భీంరెడ్డి,కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆరు కాలాలపాటు కష్టపడి పండించిన వరి పంటను రైతులు దళారులను నమ్మి మోసపోకుండా అలోచించి ధన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు.ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ గ్రామ మాజీ ఉప సర్పంచ్ దేశ్ముఖ్ చంద్రభూపాల్ రావు,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,జిల్లా ముఖ్య కార్యదర్శి అడ్వకేట్ కోస్గి నర్సింలు,మాజీ ఎంపీటీసీ ఆనందం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలీల్ భాయ్,మాజీ ఎంపీటీసీ నర్సింలు నాయక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్ఫోద్దిన్,ఉపాఅధ్యక్షులు వేముల రాములు,ఎస్సీ సెల్ అధ్యక్షులు,మాజీ వార్డు మెంబర్ గుండా బాలకృష్ణయ్య,అంబెదాస్,బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు,మైనారిటీ అధ్యక్షులు ఎండి సర్దార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లాల చంద్రయ్య,కాకి వెంకటయ్య,ఎండి మోహిన్,చిన్న పులింగ వెంకటేష్,బక్కని శ్రీనివాస్,వీరయ్య,లేబర్ యూనియన్ కోమాల కృష్ణ ప్రసాద్,కొంకరి సంజు, బురుగుపల్లి రమేష్,జాఫర్,సొసైటీ అధికారులు బక్క రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర, అరుణాచలేశ్వర ఆలయాలను దర్శించుకున్న

వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది కావలి గోవింద్

ప్రజా గొంతుక పెబ్బేర్




తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని అరుణాచలంలో అరుణాచలేశ్వరుని ఆలయాలను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెబ్బేరు మండలం శాఖాపూర్ (వై) గ్రామానికి చెందిన వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది కావలి గోవింద్, వీఆర్ఏల సంఘం సభ్యులు విజయ్ నాయుడు,శంకర్ నాయక్,ఆలయాలను దర్శించుకున్నారు, సర్వదర్శనం క్యూ వరుసలో 18 గంటలకు పైగా శివనామస్మరణములతో శ్రీ వాయులింగేశ్వరస్వామి సమేత శ్రీజ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. ఆలయంలోని శిల్పకలను, అందాలను విక్షించారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు ధర్మసమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు

ధర్మ సమాజ్ పార్టీ అనుముల మండల అధ్యక్షులు మామిడి రవి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ నవంబర్:16




రాష్ట్రంలో జరుగుతున్న కులగననకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు ధర్మసమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అనుముల మండల అధ్యక్షులు మామిడి రవి గారు తెలియజేసినారు ఈ రిజర్వేషన్లు అమలు అయిన కాడినుంచి ఒక సామాజిక వర్గం మాత్రమే అన్ని రంగాలలో లబ్ధి పొందింది కనుక ఎస్సీ వర్గీకరణ అనే డిమాండ్ సామాజిక న్యాయంగా ఉండాలి అంటే మాదిగలకు ,11% రిజర్వేషన్ కల్పించాలి అదేవిధంగా అన్ని ఉపకులాలను లెక్కించి ఎవరి జనాభా ఎంతో వారికంత వాటా ఇవ్వాలని అదేవిధంగా కొందరు నా మాల సోదరులు ఈ డిమాండ్ ని మమ్మల్ని ఎందుకు విడదీస్తున్నారు అని అంటున్నారు కానీ ఇక్కడ ఎక్కువ శాతం మాదిగలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి సామాజిక న్యాయం చేయాలని ఎస్సీ వర్గీకరణ అనేదిన్యాయమైన డిమాండ్ అని అనుముల మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు మామిడి రవి, ఎస్సీ వర్గీకరణ డిమాండ్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు.

## పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు.

తెలిపిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 16:



పత్రికా రంగం సమాజానికి అద్దంగా నిలుస్తుంది. నిష్పక్షపాతంగా, ధైర్యంగా, నిజాయితీతో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల కృషి అసమానది. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను, సమన్వయంతో ప్రజలకు అందించి, సమాజం చైతన్యవంతం కావడానికి సహాయపడుతున్న పాత్రికేయులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మెదక్ జిల్లా,శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి, ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యం వితరణ



ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట నవంబర్ 16

హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రానికి చెందిన దైనంపెల్లి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు అనంతరం పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్(బుజ్జన్న),కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసని మార్కండేయలు మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి,పరకాల మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు చిందం రవి,మారపెల్లి వరదరాజు,మాజీ సర్పంచులు దుబాసి క్రిష్ణమూర్తి,అబ్బు ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం ద్వారా ఆర్థిక సహాయం



మృతి చెందిన రైతుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉన్నందుకు అంత్యక్రియలకు 9000 వేలు.. సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామ మాజి సర్పంచ్ కృష్ణయ్య తండ్రి దగ్గుల ఎల్లయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య సొసైటీ బ్యాంకులో నెంబర్ షిప్ ఉన్నందున అంత్యక్రియల నిమిత్తం 9000 వేలు ఆర్థిక సాయం డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి చేతుల మీదుగా అందించారు.తర్వాత పుట్టపాడు సాక్షి విలేఖరి మిత్రుడు శేఖర్ తండ్రి అంత్యక్రియలో కూడా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,జలీల్ భాయ్, స్థానిక గ్రామ అధ్యక్షుడు భీమయ్య, సాయన్న,సురేష్,వెంకట్ రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన క్రీడా శాఖ అధికారికి సన్మానం.



ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్

కరీంనగర్ జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ ను శనివారం జిల్లా క్రీడా శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినరాష్ట్ర బేస్‌బాల్ సంఘం సంయుక్త కార్యదర్శి ఎండీ యూనిష్ పాష , తెలంగాణ ఖోఖో సంఘం రెఫరీ బోర్డు కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాశ్ , సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఉపాధ్యాక్షులు బిట్ర శ్రీనివాస్ , పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ , పెద్దపల్లి జిల్లా టగ్ ఆఫ్ వార్ సంఘం ప్రధాన కార్యదర్శి ఆలేటి సంపత్ కుమార్, పాల్గొన్నారు.

## జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు



తెలంగాణ బిజేపీ రాష్ట్ర గిరిజన మోర్చమహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ నవంబర్: 16

ఒక దేశంలో బాధ్యతాయుతమైన మరియు విధేయతతో కూడిన ప్రెస్ లేకపోతే, దేశం పురోగమించదు మరియు అభివృద్ధి చెందదు. ప్రజాస్వామ్య సమాజానికి మన పనిని తప్పనిసరి చేసే ప్రధాన విలువను, ప్రజల విశ్వాసానికి మనం ఎందుకు అర్హులం అనే ప్రశ్నకు సమాధానమిచ్చే విలువను, పత్రికా స్వేచ్ఛకు ప్రత్యేక రక్షణ కల్పించడాన్ని మన వృత్తి వదులుకుంటే జర్నలిజానికి విలువైన భవిష్యత్తు ఉండదు. ఆ విలువ పాత్రికేయ స్వాతంత్ర్యం.ప్రజాస్వామ్య దేశంలో పత్రికా విలేకరులు ప్రజా సమస్యల పైన ప్రతినిత్యం ప్రభుత్వానికి ప్రజల సమస్యలను వెలుగుదీసి అర్థమయ్యే రీతిలో రాస్తే ఏ ప్రభుత్వాలు అయినా సమస్యలను పరిష్కారం చేయకపోతే వాటిపై గల మెత్తే అర్హత ఉన్న ఏకైక వ్యక్తులు పాత్రికేయ మిత్రులు..ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలిచేది పాత్రికేయ మిత్రులు..పాత్రికేయులు రాసే అక్షరాల ద్వారా ప్రభుత్వాలను నిలబెట్టవచ్చు అదే ప్రభుత్వాలను కూలగొట్టవచ్చు..పాత్రికేయుల కలం ఒక తుపాకి. మీరు రాసే అక్షరమే తూటా. మీ అక్షరమే పేద ప్రజల పాలిట ఆయుధాలు కావాలి. ఆ విధంగా పాత్రికేయ మిత్రులు ముందుకు పోవాలని చెప్పి వచ్చే ముందు రోజుల్లో ఎన్నో సంచలనాత్మకమైన మార్పులు సమాజంలో తీసుకురావాలి మీ ద్వారా అని చెప్పి కోరుకుంటూ..తెలంగాణ రాష్ట్ర బిజెపి గిరిజన మోర్చమహిళా కన్వీనర్-బానోత్ జ్యోతి నాయక్

## నవంబర్ 23న నల్లగొండ జిల్లా కేంద్రం లో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయలి



పీసీసీ కార్యదర్శి కొండేటి మల్లయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా: నవంబర్: 16

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లా నకిరేకంటి సైదులు మాదిగ సమన్వయకర్తగా నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల మాదిగల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య హాజరై మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మాదిగ ఉద్యోగులు, మేధావులు, మహిళలు,యువకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారుఈ సమావేశానికి లాయర్ నాగారం అంజయ్య, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు చిన్న శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల సైదులు, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, మాజీ ఎంపీపీ వెంకన్న,ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల మాదిగ మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ హాజరయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి: మంత్రికొండా.సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి :



నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి గారి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేడు హన్మకొండలోని డిసిసి భవన్ లో నిర్వహించిన పార్టీ అంత్గత సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గడప గడపకు చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి గారి పర్యటనను విజయవంతం చేసే దిశగా పార్టీ కేడర్ సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని నేతలు, కార్యకర్తలకు మంత్రి సురేఖ కోరారు. ఆ రోజున కాళోజీ కళా క్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో సీఎం పాల్గొననున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , ఎంపీలు బలరాం నాయక్ , కడియం కావ్య , జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేన రెడ్డి , పలువురు కార్పోరేషన్ ఛైర్మన్ లు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు

## జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు:ఎండి యూసుఫ్(తబ్బు)



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి :

ఏ స్వార్ధం లేకుండా మంచి, చెడులను ఎత్తి చూపి సమాజ శ్రేయస్సు కోరుకునే పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు. 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు) పాత్రికేయ మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన

ప్రజా గొంతుక నవంబర్ 16 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ







దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త పట్టణ పరిధిలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి క్రీ'శే" కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని అఖిల భారత నిత్య అన్నదాన సత్రం, మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ కలిసి ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియాలి. విలువలకు కట్టుబడిన వ్యక్తిగా జీవితాంతం అదే విలువలతో బతికారని ఆయన సేవలను కొనియాడారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు కొండా లక్ష్మణ్ అండగా ఉన్నారనే విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 1952లో బాపూజీ రూపొందించిన 'సహకార సంఘాలు' దేశంలోనే ప్రప్రథమం కావడం విశేషం. చేనేత ఉత్పత్తుల క్రయ విక్రయాల కోసం 1952లో 'హైకో'ను ఏర్పాటు చేశారు. ఇతర వృత్తుల వారిని కూడా సహకార రంగ పరిధిలోకి తెచ్చారు. తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం 'జలదృశ్యం' లోనే పురుడు పోసుకుంది. 1967,1973లో నల్గొండ జిల్లా భువనగిరి నుండి ఎం ఎల్ ఏ అని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి ఇల్లు ఇచ్చి టీడీపీ పాలనలో ఇల్లును పొగుట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లీ నర్సింహా,అఖిల భారత సంఘం అధ్యక్షులు కండగట్ల స్వామి,భద్రాచలం పద్మశాలి అన్నసత్రం అధ్యక్షులు బోసిక యాదగిరి, పద్మశాలి అధ్యక్షులు శిరాందాస్ కృష్ణయ్య,కార్యదర్శి పగడిమర్రి రాఘు రాములు, కోశాధికారి పూలిజాల శ్రీనివాస్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కొంగ్ర శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు తిపర్తి రుక్మా రెడ్డి,హన్మంతు వెంకటేష్ గౌడ్,చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్,చేనేత సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి నర్సింహా,వనం చంద్రమౌళి, అలె యాదయ్య,వనం జగదీష్, శ్రీనివాసులు, పున్న శైలజ,పుష్పాలత, ముషి అంజన్ (ప్రెస్),గాజుల ఆంజనేయులు,కౌన్సిలర్ లు పులిజాల లక్ష్మి శ్రీనివాస్,గాజుల మురళీ, పున్న అమరావతి శ్రీనివాస్, పున్నబోయన భూదేవి సైదులు,గడ్డం వెంకటయ్య, యువ నాయకులు సుభాష్ నాయక్,పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యుడు నారీ ఐలయ్య డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ నవంబర్: 16






కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య పిలుపునిచ్చారుశని వారం రోజున నిడమనూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన సిపిఎం మండల 8వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి కింద ఇస్తున్న రైతుబంధు పథకాన్ని అమలు చేస్తూ మరణించిన రైతులందరికీ ఉచిత బీమా సౌకర్యం గత ప్రభుత్వం ఆదుకునే వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో ఘోర వైఫల్యం చెందారని విమర్శించారు అటు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల జరిగి సంవత్సరం కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నిత్యాసరోస్తుల ధరలు పెంచి ప్రజల పైన ఆర్థిక భారాలు మోపారని వాటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా నేడు పండించిన పంటకు కొనుగోలు చేయడంలో రైతు నాదుకోవడంలో నిర్లక్ష్యం తగదని అతివృష్టి అనావృష్టితో రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని వర్షంలో నష్టపోయిన పంటతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఉన్న పండించిన పంటను సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేస్తే కొన్ని బాధలు తీరుతాయని ఆశించిన రైతాంగం విషయములో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు ప్రపంచ మార్కెట్లో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పడిపోయినా భారత దేశంలో వాటిని తగ్గించకుండా ప్రధానమంత్రి మోడీ నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సాగు తాగునీరు అందించడంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం అవుతున్న పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల్ని ప్రణాళిక బద్ధంగా బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని లేనిచో ప్రజలతో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 15 మందితో మండల కమిటీ ఎన్నికై తిరిగి రెండోసారి కార్యదర్శిగా కందుకూరి కోటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిమండల కమిటీ సభ్యుల లికోమండ్ల గురవయ్య నల్లబోతు సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ మాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శీను మండల కార్యదర్శి కందుకూరి కోటేషు సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డివిజన్ కార్యదర్శి రమేష్, త్రిపురారం మండల కార్యదర్శి దైద శ్రీను .మండల నాయకులు మణికంటి చంద్రశేఖర్.కొంచెం శేఖర్.ఫాలోజు సుదర్శన్ .మెరుగు రాములు.ముత్యాల కేశవులు .కొండేటి సామంతు.ఇంజమూరు శివకృష్ణ కొట్టేపాక అంజయ్య.తోటపల్లి నారాయణ .కొండేటి అరుణ.రామరాజు యశోద తదితరులు పాల్గొన్నారు

# దొంగలకు అందుబాటులో తాళం చేతులు ఉంచరాదు

మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య

ప్రజా గొంతుక /కేసముద్రం /నవంబర్/ 16




ఇంటి నుండి బయటకి వెళ్లేటప్పుడు తాళం చేతులు వెంట తీసుకువెళ్లాలని,ఇంటి దగ్గరే తాళం చేతులు ఉంచడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. కేసముద్రం మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై మురళీధర్ తో కలిసి రూరల్ సిఐ సర్వయ్య పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువైన ఆభరణాలు,నగదు, ముఖ్యమైన పత్రాలు ఇళ్లల్లో మరియు బీరువాలో ఉంచుకొని ఇంటి నుండి బయటకు వెళ్లే సందర్భంలో తాళం వేసి అట్టి తాళం చెవిని ఇంటి గుమ్మం పై భాగాన,చుట్టూ ప్రక్కల ఇంటి ఆవరణంలో పెట్టరాధని,తాళం చేతులు వెంట తీసుకుని వెళ్లాలని సూచించారు. తాళం చేతులు ఇంటి ఆవరణంలో అందుబాటులో ఉండడం వల్ల దొంగలకు దొంగతనాలు సులభంగా చేయడం వీలవుతుందని తెలిపారు. అలాగే బీరువాలో విలువైన వస్తువులు,బంగారం, నగదు, ఉంచి అట్టి బీరువా తాళం చేతులు మంచం పరుపు క్రింద,తల దిండ్ల క్రింద, అందుబాటులో ఉంచవద్దని అలా ఉంచిన యెడల దొంగలు ఇంట్లో జొరబడితే సులభంగా చోరీకి గురవుతారని తెలిపారు. అట్టి ఇంటి తాళాలు, బీరువా తాళాలు తమ వెంట తీసుకువెళ్లడం వల్ల దొంగ విధానాలు జరిగే అవకాశం చాలా తక్కువ అని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ప్రయాణంలో ఆభరణాలు సంచులలో బ్యాగులలో ఉంచవద్దని, విలువైన వస్తువులతో ప్రయాణం చేయరాదని తెలిపారు. సుదూర ప్రాంతాలకు , యాత్రలకు వెళ్లేటప్పుడు ఇంటి చుట్టుపక్కల వారిని అప్పుడప్పుడు ఇంటి వైపు గమనించాలని చెప్పి వెళ్లాలని ఈ సందర్భంగా సీఐ సర్వయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శంషాబాద్ లో రెండవ ఏఎన్ఎంల మొదటి మహాసభ విజయవంతం చేదాం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు,

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్లో రెండవ ఏఎన్ఎంల మహాసభఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి పిలుపునిచ్చారు. శనివారం శంషాబాద్లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సమస్యలను చర్చించేందుకు మహాసభ నిర్వహించారు. ముఖ్య అంశాలు,పానుగంటి పర్వతాలు రాష్ట్రంలో 7000 మంది రెండవ ఏఎన్ఎంలు ఉన్నారని పేర్కొన్నారు. గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ వీరి సేవలను రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. ఈ ఏఎన్ఎంలు తమ కృషి ద్వారా ప్రభుత్వాలకు అనేక అవార్డులు సాధించిపెట్టారని, కానీ తగిన గుర్తింపు మాత్రం పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాసభ ఉద్దేశం: 1. రెండవ ఏఎన్ఎంల సమస్యలను వివరంగా చర్చించడం. 2. భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం. 3. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం. ప్రముఖ పాల్గొనేవారు: పామిడి శేఖర్ రెడ్డి – జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్దత్తు నాయక్ – జిల్లా కార్యదర్శి,జే పద్మ – రాష్ట్ర నాయకురాలు,సక్కురు నాయక్ – జిల్లా కార్యవర్గ సభ్యుడు,ఎండి యూసుఫ్ – ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు,పాలమాకుల జంగయ్య – సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎం నరసింహ – రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి,రామాంజనేయులు – రాష్ట్ర,నాయకుడు,పిలుపు: పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ప్రతినిధులు మహాసభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ ఐకమత్యంతో పనిచేయాలని తెలిపారు. సందేశం: ఈ మహాసభ ద్వారా రెండవ ఏఎన్ఎంలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభావవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా తిగుళ్ల చంద్రయ్య నియామకం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడిగా నియామకం అయినారు. నియామకపత్రం అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈ సంధర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి, స్టేట్ సెక్రటరీ గందురి నరసింహ కి, టి పి సి సేవాదల్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రావిరాల రాజేంద్రప్రసాద్ కి, మరియు చౌటుప్పల్ కాంగ్రెస్ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి , ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,పబ్బు రాజు , మోగదాల రమేష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాధగోని శేఖర్ మరియు కౌన్సిలర్లు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. నా యొక్క ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# పేద కుటుంబానికి బియ్యం వితరణ

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అందజేత.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు రుద్రాక్షల మల్లయ్య చారి ఇటీవల మరణించగా వారి కుటుంబానికి ఆర్థిక ఇబ్బందుల ఉండటంతో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రి.నెం. 329/2021 బోనకల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ వారి కుటుంబానికి విశ్వబ్రాహ్మణ సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసచారి, మండల అధ్యక్షుడు రావుట్ల వెంకటాచారి , మండల ప్రధాన కార్యదర్శి తాటికొండ విసిగ్నాచారి, సహాయ కార్యదర్శి రావుట్ల లక్ష్మీనారాయణ చారి చిట్టోనోజు సతీష్ చారి ప్రచార కార్యదర్శి బంగారు అప్పలాచారి, మోడేపల్లి వీర బ్రహ్మచారి విశ్వ బ్రహ్మచారి ద్రోణాజుల నాగ బ్రహ్మచారి వైరా మండల అధ్యక్షులు రుద్రాక్షల నరసింహ చారి చింతకాని నాయకులు బస్వాచారి, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సమస్య పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ – 1, పద్మా నగర్ ఫేజ్ –2 సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి వక్ఫ్ బోర్డు సమస్యతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించేలా సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంధర్భంగా పద్మనగర్ ఫేజ్ –1, ఫేజ్ –2 వాసులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లోని 55 కాలనీలలో, 171 సర్వే నెంబర్లలో గత కొన్ని రోజులుగా వక్ఫ్ బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేశారని,ఈ కాలనీలలోని దాదాపు 90 శాతం మంది ప్రజలు అప్పులు చేసి లోన్లు తీసుకొని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్లాట్లు కొని పెట్టుకుంటే వక్ఫ్ బోర్డు పేరుతో ప్రజలను వ్యధకు గురిచేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ దృష్టికి తీసుకురాగా ఇప్పటికే పలుమార్లు ఆర్డీవో, కలెక్టర్, డిఆర్, డిఐజి, ఐజీ వంటి ఉన్నతాధికారులను కలిసి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే ప్రజల పక్షాన పోరాడి సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ నాకు మద్దతుగా నిలిచి నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ ఫేజ్ –1 అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, పద్మా నగర్ ఫేజ్ –2 అధ్యక్షులు సత్తిరెడ్డి, సంక్షేమ సంఘాల సభ్యులు పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, సతీష్, అప్పారావు, మురళీ, బ్రహ్మానందం, దేవేందర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్

ప్రజా గొంతుక న్యూస్/ గోదావరిఖని




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-%3 పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్ డివిజన్ పరిధి రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జే ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ గోదావరిఖని అశోక్ నగర్, శ్రీ చైతన్య డిగ్రీ %డ% పీజీ కాలేజ్ గోదావరిఖని, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (గర్ల్స్ ) గోదావరిఖని, ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ క్లియర్ స్కూల్ జ్యోతి నగర్ ఎన్టిపిసి, జడ్పీహెచ్ఎస్ ఎన్టిపిసి మొత్తం 07 సెంటర్లలో అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద (144 సెక్షన్) 163 బి ఎన్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా ఏసీపి అభ్యర్థులకు సూచనలు చేశారు. పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 8:30 గంటల నుండి ఉదయం సెషన్‌కు, మధ్యాహ్నం 1:30 నుండి మధ్యాహ్నం సెషన్‌కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని, పరీక్ష మొదలు సమయం తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనాలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు. ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

## కుల గణన సర్వేని సద్వినియోగం చేసుకోవాలి కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతులు.



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మధిర మున్సిపాలిటీ 9 మరియు 10 వార్డుల కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతులు అన్నారు. వార్డుల్లో కొనసాగుతున్న కుల గణన కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతుల నివాసానికి వచ్చిన సర్వే అధికారులు వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా మల్లాది వాసు సవిత దంపతులు మాట్లాడుతూ సర్వేలో వివరాలు చెప్పడం వలన ప్రజలకు ఎటువంటి నష్టం లేదన్నారు. ప్రజల కంది సంక్షేమ పథకాల్లో ఎటువంటి కోత ఉండదన్నారు. అపోహాలు వీడి సర్వే కొచ్చిన అధికారులకు ప్రజలు వివరాలను అందించాలని వారు సూచించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిత్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో కులగణన సర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సర్వే అధికారులు అనిల్ వినయ్ కుమార్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




ప్రజా గొంతుక కేసముద్రం నవంబర్ 16

లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో కేసముద్రం విలేజ్ లోని 30 మంది పేద వృద్ధులకు కేసముద్రం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది దుప్పట్లు తీసుకున్నవారు ఈ చలికాలం సమయంలో పంపిణీ చేయడం మా అదృష్టం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి గారు కేసముద్రం లయన్స్ క్లబ్ ఫాస్ట్ జెడ్ సి చిర్రా ఏకాంతం గౌడ్ ఎర్నం శ్రీరాములు క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ మరియు సభ్యులు బెజ్జం ప్రేమ్ కుమార్ మారం సమ్మిరెడ్డి ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సట్ల శివ భరత్ దాసరి అశోక్ పరంకుశం శ్రీహరి గారుమడిపెద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా తూప్రాన్ జర్నలిస్ట్ లకు ఘన సన్మానం.



జర్నలిస్ట్ లను సన్మానించిన దుర్గా మాత రియల్ ఎస్టేట్ కైలాస్ రాం చంద్రం గుప్త. హాజరైన ప్రముఖులు బుడ్డ భాగ్యరాజ్, డాక్టర్ అఫ్సర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 16:

తూప్రాన్ జర్నలిస్ట్ లను జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా దుర్గా మాత రియల్ ఎస్టేట్ కైలాస్ రాం చంద్రం గుప్త, బుడ్డ భాగ్యరాజ్,డాక్టర్ అఫ్సర్, కుమ్మరి రమేష్, యాదగిరి, బల్ రాం రెడ్డి ల బృందం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కైలాస్ రాం చందర్ గుప్త మాట్లాడుతూ తూప్రాన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి అహర్నిశలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నానరని గుర్తు చేశారు. అనంతరం బుడ్డ భాగ్య రాజ్ మాట్లాడుతూ పత్రికా రంగం సమాజానికి అద్దంగా నిలుస్తుంది. నిష్పక్షపాతంగా, ధైర్యంగా, నిజాయితీతో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల కృషి ఎనలేనిది అని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను సమన్వయంతో ప్రజలకు అందించి, సమాజం చైతన్యవంతం కావడానికి సహాయపడుతున్న పాత్రికేయులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు డాక్టర్ జానకిరామ్, బుక్క అశోక్, ఐ.రవీందర్, శివ శంకర్ గౌడ్, పెద్ది గారి నగేష్, గైనిభైటి భాస్కర్ గౌడ్, ఎస్. సంధీప్, రాజ శేఖర్, జయ్ పాల్ రాథోడ్, గౌస్ భాయ్, అఖిల్ భాయ్, భూషణం చారి, గడ్డం ప్రశాంత్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హరి ప్రసాద్, పూర్ణ రాజు, డి.కృష్ణ, పి.ఆంజనేయులు గౌడ్ , కే.వేణుగోపాల్, చందూ, కే.మోజేస్, వి.దయానంద్ గౌడ్, హర్ష వర్ధన్ గౌడ్ తదితరులను జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి సత్కరించారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

నందిగామ మండలం అయ్యప్ప దేవాలయం సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురుస్వామి ఆశీస్సులు తీసుకొని బిక్షలో భాగమయ్యారు. సన్మానం:అన్నదానం నిర్వహించిన జంగారి రాములు ను విష్ణువర్ధన్ రెడ్డి శాలువాతో సన్మానించారు. సందేశం:ఈ కార్యక్రమం పట్ల ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, భక్తుల సేవలో పాల్గొనడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. అన్నదాన సేవ మన సంప్రదాయంలో ఎంతో పవిత్రమని, దీనివల్ల సర్వులకు మేలుకలుగుతుందని అన్నారు. గురుస్వామి ఆశీస్సులు:ఈ కార్యక్రమంలో ఆయన్ని ఆశీర్వదించిన గురుస్వాములు, భక్తుల ఆత్మసంతృప్తి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అనేది ఆధ్యాత్మిక దిశగా మంచి పరిణామమని అన్నారు. అన్నదానం భక్తి భావానికి ప్రతీక అని పునరుద్ఘాటించారు.

## అయ్యప్ప మాలధారణ వేయడం దేవుడు ఇచ్చిన గొప్ప వరం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మన్ రెడ్డి రాజు ప్రారంభించారు. ఈరోజు అన్నదాతలు కంచర కుంట్ల రామిరెడ్డి దంపతులు మరియు చెవ్వగొని వెంకటేశం దంపతులు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన భక్తులు అదృష్టవంతులు అయ్యప్ప మాలధారణ అందరూ వల్ల అయ్యే పని కాదు స్వామివారి దయవల్ల మీరందరూ అయ్యప్ప మాల వేసి ఇక్కడ దేవాలయంలో ఉంటున్నారంటే ఇక్కడ సాక్షాత్తు శబరిమల నుండి అయ్యప్ప వచ్చి చౌటుప్పల్ లో ఉన్నట్లే అనిపిస్తుందని అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేయడం గొప్ప సంకల్పంతో చేసే పని స్వామివారికి అన్న ప్రసాద వితరణ చేసి భక్తులు ప్రతి ఒక్కరు అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం పొంది ఈ చౌటుప్పల పట్టణం దినదిన అభివృద్ధి చెంది ఆ అయ్యప్ప దీవనలు ఈ చౌటుప్పల పట్టణంపై మరియు ఈ ప్రాంతం పైన ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను. అన్న ప్రసాద వితరణ చేసిన భక్తులకు స్వామివారి అండదండలు ఎల్లప్పుడు ఉండి సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలు భగవంతుడు కల్పించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలోదేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురు స్వామి బొబ్బిళ్ళ మురళి గురు స్వామి తూర్పాటి శంకర్ గురుస్వామి చింతల సాయిలు ఉప్పు ఆంజనేయులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి కంచరకుంట్ల వెంకటరెడ్డి సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ పబ్బు కుమార్ పోలుదాసు నగేష్ బొడ్డు రాజేందర్ రెడ్డి అనుమరాజ రాజశేఖర్ అనంతరామయ్య చౌదరి గుర్రం వెంకటేశం బోరెం వెంకట్ రెడ్డి వేమిరెడ్డి ధర్మారెడ్డి కిన్నె మధుసూదన్ జక్కర్తి శేఖర్ బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ సంఘానికి రాష్ట్ర కౌన్సిలర్ లు గా ఎన్నికైన ఎండి నజీరొద్దీన్.





డి హీరో లాల్. ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట):

పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి నజీరుద్దీన్, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసుఫ్ పేట ఉపాధ్యాయులు హీరా లాల్ ను టిపిటిఎఫ్ సంఘానికి రాష్ట్ర కౌన్సిలర్, ఎన్నికైన సందర్భంగా, తోటి ఉపాధ్యాయులు మరియు టిపిటిఎఫ్ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ సందర్భంగా ఎండీ నజీరుద్దీన్ హీరోలాల్ మాట్లాడుతూ టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ తమపై ఎంతో నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పడంతో మాపై ఇంకా బాధ్యతలు పెరిగాయని, ఉపాధ్యాయుల సమస్యల పట్లనిరంతరంకృషి చేస్తామని,వారుటిపిటిఎఫ్ సంఘానికికృతజ్ఞతలు తెలిపారు.

# ఇంతకీ యోగ ప్రాక్టీస్ చేస్తున్నావా కేటీఆర్..?

మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఇంతకీ యోగ ప్రాక్టీస్ చేస్తున్నావా..? అంటూ మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ మాజీ మంత్రి కేటీఆర్‌పై సెటైర్లు వేశారు.ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు. 'పదేళ్లలో మూసీల మరింత విషం నింపి రోగాలకు కేరాఫ్ అడ్రస్ చేసినోడు.. దొరికినకాడికి మూసీని కబ్జాలు చేసిన బీఆర్ఎస్ దొంగలను కాపాడినోడు, నోట్లో నుంచి మూసీ శుద్ధి తప్ప చెయ్యాలనే బుద్ధి లేనోడు.. మూసీ గురించి మాట్లాడబట్టే. గాంధీ విగ్రహం పెడుతారంటేనే కడుపులో అక్కసు కక్కే నీలాంటి విష నాగులే అసలైన గాడ్సే వారసులు కేటీఆర్, నువ్వు నీ అయ్య ఏనాడూ గాంధీజీని అనుసరించిందీ లేదు. బతికుంటే మూసీ ప్రక్షాళనకు గాంధీజీ నేడు ముందుంటుండే' అని మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని కొల్లగొట్టి.. నాడు దేశాన్ని కొల్లగొట్టిన తెల్ల దొరలను తలపించిన బందిపోటు ముఠా మీరని విమర్శించారు. మీ నోటి నుంచి గాంధీజీ పేరు పలికినా ఆయన ఆత్మ చింతిస్తుందని తెలిపారు. 1100 కోట్లకే మూసీ పునరుజ్జీవం చేసేటట్టుంటే పదేళ్లు నువ్వు నీ అయ్య ఏం చేశారు..? నువ్వు నీ బక్వాస్ మాటలు.. అంటూ తీవ్ర విమర్శలు చేశారు.'పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలని పువ్వు పార్టీకి తొత్తు వై ప్రచారానికి కూడా పోనీ నువ్వు కాంగ్రెస్ బీజేపీ ఒక్కటంటే ప్రజలు నిన్ను పిచ్చోడు అంటున్నారు. నువ్వు ఈడ గల్లీలల్ల బీజేపీ మీద 'డైలాగులు' కొట్టుడు.. డిల్లీకి పోయి వారి కాళ్ళ మీద 'డైవులు' కొట్టుడు తెలంగాణ ప్రజలందరికీ తెలుసు కేటీఆర్.. కాళ్ళు మొక్కే ఫోటో బయటికి వస్తే ఇజ్జత్ పోతదని మంత్రుల చాంబర్ లోపలికి ఫోటోగ్రాఫర్‌ని కూడా పట్టుకుపోలేదంటగా..? తెలంగాణ ప్రజల మీద నీ నక్క ప్రేమ ఆపితే మంచిది' అంటూ మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు.

# కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ కు భూములు ఇచ్చిన రైతులకు 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి :టెక్స్టైల్ పార్క్ రైతుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు



ఆనందం వ్యక్తం చేస్తున్న టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులుకాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతుల కోరిక మేరకు 2024 జూన్ 29న ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అదేవిధంగా ఇల్లు మంజూరి చేయాలని తాను చేసిన విజ్ఞప్తి మేరకు శనివారం 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గారు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటికి ఐదు లక్షల రూపాయలతో 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం పట్ల గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పార్క్ పై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారితో పాటు మంత్రులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారుకాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ రైతులను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వాలని అడిగినదే తడువుగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రైతులు ఆనందంతో ఉన్నారని అన్నారు.నవంబర్ 19న వరంగల్ జిల్లా పర్యటనలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులు ఇండ్ల పట్టాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారుగత పాలకుల నిర్లక్ష్యంతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు భూములు ఇచ్చిన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# అధికారులను ఒత్తిడి చేసినట్లు ఆధారాలతో నిరూపిస్తే దేనికైనా సిద్ధం

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాళేశ్వరపు నర్సయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 16



హనుమకొండ జిల్లాశాయంపేట మండలంలో ప్రెస్ క్లబ్ లో అక్రమాలు జరిగాయని, భూ సమస్యలు పరిష్కరిస్తానని,దసరా పండుగ సందర్భంగా అధికారులను ఒత్తిడి చేసినట్లుగా వచ్చిన ఆరోపణలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాళేశ్వరపు నర్సయ్య తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో నర్సయ్య మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ తనపై చేసిన ఆరోపణలు అన్ని తప్పుడు ఆరోపణలని అన్నారు ప్రెస్ క్లబ్ 22 మంది సభ్యుల అభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు తీసుకెళ్లడం,కొంతమంది విలేకరులు ప్రెస్ క్లబ్ పేరు చెప్పి చేసిన తప్పులను గూర్చి ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చిన ఎందుకు పట్టించుకోలేదని అన్నారు.ఈ విషయాల మీద ప్రశ్నిస్తే ఆ విలేకరులు నాపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.నా యొక్క ఎదుగుదలను ఓర్వలేక కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను జిల్లా కమిటీకి తెలియజేయడం జరిగిందని అన్నారు జర్నలిజానికి మచ్చ తెచ్చే విధంగా కొంతమంది విలేకరులు జర్నలిజాన్ని అబాసు పాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు అధ్యక్షుడి హోదాలో ఉన్న నేను ఏమైనా తప్పులు చేస్తే 22 మంది సభ్యులను సమావేశపరిచి తప్పులను నిరూపణ చేసి వాటి ఆధారంగా అధ్యక్షున్ని తొలగించాలే తప్ప ఏక వాక్య తీర్మానంతో కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం సబబు కాదని అన్నారు. మండల ప్రజలు, అధికారులు గమనిస్తున్నారని అన్నారు.వారు చేసిన ఆరోపణలను నిరూపించాలని లేనియెడల బహిరంగ క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు.లేదంటే వారి పైన పరువు నష్టం దావా వేయడం జరుగుతుందని తెలిపారు.చిల్లర మాటలు మానుకోవాలని జర్నలిజం వృత్తిని అగౌరవపరచడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను చర్చించడానికి జిల్లాస్థాయి నాయకులు త్వరలో రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వారి సమక్షంలోనే ఎవరు తప్పు చేశారనేది తేలిపోతుందని అన్నారు.ఈ సమావేశంలో గన్ను సంతోష్ కుమార్,చల్ల రాజిరెడ్డి, నాగభూషణం,బలిజ వేణు, ఉప్పు నరసయ్య,బుచ్చిబాబు,కోడిమాల రాజేందర్,మల్లికార్జున్,అంకేశ్వరపు వంశీ,తుడుం రాజు,గీరబోయిన రాజు,బంక ప్రవీణ్, జక్కుల కృష్ణ, తదితరలు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యాలయాల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి మరియు మాజీ రాజ్య సభ సభ్యులు రావుల

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మండలం లోని ఈర్లదిన్న మాజీ సర్పంచ్ రవీందర్ తమ్ముని వివాహ కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన వెంట మండల అధ్యక్షులు వనం రాములు జడ్పిటిసి పద్మ వెంకటేష్,మాలపల్లి మాజీ సర్పంచ్ మధు సోషల్ మీడియా ఉమ్మడి మండల కన్వీనర్ వడ్డె రమేష్ అదేవిధంగా ఈ మధ్యకాలం లో గృహప్రవేశం ఐనా రామాపురం మాజి సర్పంచ్ కీ,,శే,,గోపాల్ యాదవ్ గారి ఇంటికి అదేవిధంగా పెబ్బేరు టౌన్ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి కూడా ఈ మధ్య కాలం లో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేసుకున్నందున వారి ఇంటికి వెళ్లి అదేవిధంగా విలేఖరి భాష కుమారుడి వివాహం కూడా ఈ మధ్యలో జరిగినందున,వివాహానికి రాలేక పోయినందున వారి ఇంటికి వెళ్లి నూతన జంటను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రె స్వామి కౌన్సిలర్ ఎల్లారెడ్డి సీనియర్ నాయకులు రాజశేఖర్,మజీద్,మాధవ రెడ్డి,ఆంజనేయులు,కొండల్, బీచుపల్లి,సితార,వెంకటేశ్వర్లు అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిభిరం

కల్వకుర్తి ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

టి ఏ యస్ కె- సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్




శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈనెల(నవంబర్)19 నుండి 27 వరకు.ఆమనగల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరు.ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి ఈరోజు అమనగల్ పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన సమావేశంలో పాల్గొన్న సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి గారు ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది,ఈ సందర్భంగా సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ ఈనెల 19 మంగళవారం నుండి 27 బుధవారం వరకుబిప్రతి రోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటలవరకు కొనసాగుతుంది అని,ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడును అని ఈ శిబిరం తొమ్మిది రోజుల పాటు కొనసాగుతుందని.ఈ కంటి వైద్య శిభిరం ఆమనగల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు(కల్వకుర్తి రోడ్)నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ ప్రాంత ప్రజలుఅందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిక్యాంప్ కి హాజరయ్యే వారందరు ఒక కాపీ ఆదార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరనిబి కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి గారితో పాటు...ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,కరుణాకర్ గౌడ్,మల్లేష్ నాయక్,శ్రీను,కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,మల్లయ్య,కొండల్ యాదవ్,రఘు,గణేష్,శేఖర్,శ్రీపతి రాజు,విజయ్,నాగిల్ల శివ,కాకి శివ,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి గ్రామంలో గంజాయి పట్టివేత..

వీణవంక ఎస్సై తోట తిరుపతి..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




వీణవంక మండల కేంద్రంలోని రెడ్డిపల్లి గ్రామంలో గంజాయిని తరలిస్తుంటే పట్టుకున్న వీణవంక ఎస్సై తోట తిరుపతి..ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి మాట్లాడుతూ.. బొంగోని పవన్ సాయి, బుర్ర శ్రీనాద్ మద్యం తాగడం, సిగరెట్ తాగడం, గంజాయి తాగడం,చెడు వ్యసనాలకు అలవాటు పడి, వీరికి మద్యానికి మరియు జలసాలకు డబ్బులు లేక సులువైన మార్గం ద్వారా డబ్బు సంపాదించాలని, వారి అవసరాలను తీర్చుకోవాలని ఉద్దేశంతో, గంజాయి ఎక్కడైనా తక్కువ ధరకు కొని బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు అమ్మాలని నిశ్చయించుకున్నారని తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో బొంగోని పవన్ సాయి, మిరియాల రంజిత్ రెడ్డి,ల ను పోలీసులు పట్టుకున్నారని, వీణవంక పోలీస్ స్టేషన్ లో కేసు కాగా జైలుకు కూడా వెళ్లి వచ్చారని తెలిపారు. మహారాష్ట్రలోని బల్లార్షాలో ఎంత అంటే అంత చాలా తక్కువ ధరకు దొరుకుతుందని, బల్లార్షాకు పోయి కొనుక్కొని వచ్చి అమ్ముకుంటే చాలా డబ్బు వస్తుందని ఎక్కువ జల్సాలు చేయొచ్చు, అనుకునేవారు అని తెలిపారు. అనుకున్న విధంగా జమ్మికుంట నుండి బల్లర్షకు వెళ్లి అక్కడ ఒక గుర్తు తెలియని వ్యక్తి దగ్గర, (1.135) గంజాయి 22,000/ కొనుగోలు చేసి తిరిగి జమ్మికుంటకు వచ్చారని తెలిపారు. మార్గమధ్యంలో నర్సింగాపూర్ గ్రామంలో మద్యం త్రాగే సమయంలో శ్రీనాథ్ కి కాలికి గాయం కాగా వాళ్ళిద్దరూ పవన్ సాయి ఇంటికి పోయి రాత్రి అక్కడ పడుకున్నారని తెలిపారు.మరుసటి రోజు 15 తేదీ నా మధ్యాహ్నం పవన్ సాయి శ్రీనాథ్ కలిసి తెచ్చిన గంజాయి ప్లాస్టిక్ కవర్లో పెట్టుకొని గంజాయిని కోర్కాల్ గ్రామంలో అమ్ముకుందామని ఘన్ముకుల నుంచి బండిపై కోర్కల్ కు పోతూ ఉండగా ప్రభుత్వ స్కూల్ రెడ్డిపల్లి గ్రామం వద్ద పోలీసులు పట్టుకొని వారిని విచారించగా వారు అక్కడినుండి పారిపోవాలని ప్రయత్నం చేశారు వారిపై అనుమానం వచ్చి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# సత్యనారాయణ స్వామి వ్రత పూజ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కార్తీక పౌర్ణమి సందర్భంగా షాద్ నగర్ పట్టణం 13వ వార్డు కౌన్సిలర్ కానుగు అనంతయ్య నివాసంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, "అనంతయ్యవారి నివాసంలో నిర్వహించిన వ్రత పూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమైన విషయం. భక్తి భావంతో నిర్వహించే ఈ పూజలు అందరికీ శాంతి, సంపదలను అందిస్తాయి" అని అభిప్రాయపడ్డారు.పాల్గొన్న ప్రముఖులు:గుండు అశోక్,సందీప్ సింగ్,కావలి అశోక్ యాదవ్,చీపిరి సాయి,యాదవ్,కొండే,మల్లేష్,తమకొండ,రాజశేఖర్,నరేందర్,ఈ పూజ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి పరవశంతో జరిగి, భక్తులందరి హర్షం పొందింది. సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం ప్రసాదం పంపిణీ చేసి, భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు.

## విద్యుత్ అంతరయానికి ప్రజలు సహకరించగలరు

పి జానయ్యఏ ఇ నిడమనూర్విద్యుత్ శాఖ.



తేదీ: 17/11/2024 నాడు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 33/11 కె.వి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు సబ్ స్టేషన్ లో 11 కె.వి నిడమనూరు వాటర్ వర్క్స్ ఫీడర్ నందు ఉన్నటువంటి చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు సప్లైనిలిపివేయ డుతుంది .కావున నిడమనూరు, నరసింహుల గూడెం, మరియు శాఖాపురం, గ్రామాల గృహ, వాణిజ్య, పరిశ్రమల మరియు వ్యవసాయ వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించగలరని మనవి.

## జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సొసైటీ ధర్మసాగర్ ఆధ్వర్యంలో,జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి, ఉమ్మడి మండలాల ప్రజలకు,మీడియా మిత్రులకు దినోత్సవ శు భాకాంక్షలుతెలియజేసిన జర్నలిస్టులు.కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ "సొసైటీ" అధ్యక్షుడు విజయ్ గంగారపు,ప్రధాన కార్యదర్శి పొలుమారి ప్రవుల కుమార్,కోశాధికారి కర్ర రాజేశ్వర్ రెడ్డి,సహాయ కార్యదర్శి హనుమకొండ ప్రసాద్,చిట్యాల రమేష్ పాల్గొన్నారు.

## గోశాలకు గ్రాసం వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ఓదెల మండలం జీలకుంట వాస్తవ్యులు రాగిడి మంగ-శ్రీనివాసరెడ్డి సుల్తానాబాద్ లోని స్థానిక పెరిగిద్ద ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీధర్మశాస్త్ర గోశాలలోని గోమాతల గ్రాసం నిమిత్తం 1116/ రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ, మన హిందూ సాంప్రదాయంలో గోమాతకు ప్రముఖ స్థానం ఉందని వాటిని సంరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రతి ఒక్కరూ తమ సమీపంలోని గోశాలకు, గోమాతలకు గాని వారి శక్తి మేర సహాయం చేసి వాటి సంరక్షణకు మీ వంతు సహాయం అందజేయాలని కోరారు. గోశాల ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు అందజేశారు.

## వివిధ శుభకార్యాలయాల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి మరియు మాజీ రాజ్య సభ సభ్యులు రావుల

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మండలం లోని ఈర్లదిన్న మాజీ సర్పంచ్ రవీందర్ తమ్ముని వివాహ కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన వెంట మండల అధ్యక్షులు వనం రాములు జడ్పిటిసి పద్మ వెంకటేష్,మాలపల్లి మాజీ సర్పంచ్ మధు సోషల్ మీడియా ఉమ్మడి మండల కన్వీనర్ వడ్డె రమేష్ అదేవిధంగా ఈ మధ్యకాలం లో గృహప్రవేశం ఐనా రామాపురం మాజి సర్పంచ్ కీ,,శే,,గోపాల్ యాదవ్ గారి ఇంటికి అదేవిధంగా పెబ్బేరు టౌన్ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి కూడా ఈ మధ్య కాలం లో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేసుకున్నందున వారి ఇంటికి వెళ్లి అదేవిధంగా విలేఖరి భాష కుమారుడి వివాహం కూడా ఈ మధ్యలో జరిగినందున,వివాహానికి రాలేక పోయినందున వారి ఇంటికి వెళ్లి నూతన జంటను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రె స్వామి కౌన్సిలర్ ఎల్లారెడ్డి సీనియర్ నాయకులు రాజశేఖర్,మజీద్,మాధవ రెడ్డి,ఆంజనేయులు,కొండల్, బీచుపల్లి,సితార,వెంకటేశ్వర్లు అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## బుసలు కొడుతున్న నాగుపాము

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట



అచ్చంపేట పట్టణంలోని ఓ ఇంట్లోకి నాగుపాము చొరబడింది. ఇది గమనించిన సభ్యులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అమ్రాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వట్టవర్లపల్లి గ్రామానికి చెందిన సుమన్ కు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. సుమన్ వెంటనే అక్కడ చేరుకొని పాముకు ఎలాంటి హామీ జరగకుండా సురక్షతంగా కాపాడి అటవీ అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు.

## అంబులెన్స్ లో నార్మల్ డెలివరీ చేసిన 108 సిబ్బంది

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని మల్కాపురం బీపీసీఎల్ కంపెనీలో పనిచేయుటకు ఒరిస్సా నుండి వలస వచ్చిన ముఖేష్ కుటుంబం అతని భార్య సంతోషి కుమారి 19 సం,, శనివారం ఉదయం 6బీ44 గంటల సమయంలో పురిటి నొప్పులతో బాధపడుతూ 108 చౌటుప్పల్ కి సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకొని హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో పురిటి నొప్పులు అధికం కావడంతో వెంటనే ఈఎంటి గనం శివ ఆంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ చేసి వారిని స్థానిక సి హెచ్ సి గవర్నమెంట్ హాస్పిటల్ చౌటుప్పల్ లో అడ్మిట్ చేయడం జరిగింది తల్లి బిడ్డ పూర్తి ఆరోగ్యంగానే ఉన్నారని వైద్యులు తెలిపారు.

## మధిర ఎక్సైంజ్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు విజ్ఞప్తి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



మధిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మధిర సిఐ రామ్మూర్తి ప్రజలకు తెలియజేయునది పట్టణ ప్రజలకు కొన్ని సూచనలు తెలపడం జరిగింది. ముఖ్యంగా యువత ఎటువంటి పెడదారి పట్టకుండా మద్యానికి మాదకద్రవ్యాలకు బానిస కాకుండా చాలా చైతన్యవంతంగా తమ జీవితాలను నిర్మించుకోవాలని కోరుతున్నానని ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారి యొక్క జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలపడం జరిగింది.ప్రత్యేకించి యువత ఎలాంటి పెడదారి పట్టకుండా మంచి ఉపాధి మార్గాన్ని ఎంచుకొని మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా మంచి జీవన విధానాన్ని ఎంచుకోవాలని కోరుతున్నానని అనుమానాస్పదంగా మాదకద్రవ్యాలు విక్రయించినను కలిగి ఉన్నను మాకు సమాచారం అందించిన వెంటనే తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ తరపున వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుని వారిని రిహాబిలేషన్ సెంటర్కు పంపడం జరుగుతుందని వారి యొక్క జీవితాన్ని మార్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చట్టపరంగా కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని కాబట్టి ప్రజలందరూ మాకు ఏ విధమైన సమాచారం అందించినా తక్షణమే స్పందించి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు వివరించడం జరిగింది.

## ప్రజలకు మంచి చేసే ఏ పనినైనా ప్రోత్సహించాల్సిందే



కాలుష్యరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని ఇండస్ట్రియల్ పార్కులో కాలుష్య రహిత పర్యావరణహిత క్యారీ బ్యాగ్స్ ఉత్పత్తి చేసే రమణి ఇండస్ట్రీస్ ని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీతో కలిసి ప్రారంభించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రస్తుతం పాలిత్న్ క్యారీ బ్యాగ్స్ వల్ల భూమి నీరు గాలి కాలుష్యంగా మారాయని, కాలుష్యానికి హాని చేయకుండా ఉండే క్యారీ బ్యాగ్స్ ని ఉత్పత్తి చేసే టెక్నాలజీని రూపొందించిన డి ఆర్ డి ఓ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పర్యావరణానికి మేలు చేసే క్యారీ బ్యాగ్స్ ఉత్పత్తి చేసే పరిశ్రమను స్థాపించిన రమణి ఇండస్ట్రీస్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరు పర్యావరణానికి మేలు చేసే పరిశ్రమలు స్థాపించాలని అటువంటి వారికి మా పూర్తి సహకారం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కాలుష్యం ఎక్కువై ప్రజలు రోగాల బారిన పడుతున్న తీరు మనసుని కలచి వేస్తుందని ఆవేదన చెందారు.పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని తమ వంతు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ చైర్మన్ సుధీర్ రెడ్డి, డి ఆర్ డి ఓ సైంటిస్ట్ వీరబ్రహ్మం లతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ కు సన్మానం

ప్రజా గొంతుక పెబ్బేరు



వనపర్తి జిల్లా అదనపుకలెక్టర్ రెవెన్యూ నూతనంగా నియమితులైనజి.వెంకటేశ్వర్లుమర్యాదపర్వకంగా కలిసినజిల్లా అధ్యక్షులురాజేంద్రప్రసాద్యాదవ్,కాంగ్రెస్ నాయకులు.అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు గారికి పూలమొక్క ఇచ్చి, శాలువాతో సన్మానం చేయడం జరిగింది.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వనపర్తి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్,రాంపురం సహదేవుడు,వెంకటయ్య పాల్గొన్నారు.

## చైతన్య పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన కార్యక్రమం నిర్వహణ

కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు

చైతన్య పాఠశాల కరెస్పాండంట్ మేరెడ్డి యల్లారెడ్డి



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రం లోని చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా శనివారం స్వయం పరిపాలన కార్యక్రమం నిర్వహించబడినది ఇట్టి కార్యక్రమలో విద్యార్థిని విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని కలెక్టర్, డిఈవో, ఎంఈవో తదితర వేశాధారణలతో అలరించారు. ఈ సందర్భంగా చైతన్య పాఠశాల కరెస్పాండంట్ మేరెడ్డి యల్లారెడ్డి విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలిపారు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని చిన్ననాటి నుండి లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సారెడ్డి ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు శరత్, ఆనంద్ హసేన్ మియా, మనోహర్,శ్రావణి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## ఎస్సి వర్గీకరణ కు వ్యతిరేకంగా వినతిపత్రం

ఎస్సి కమిషన్ తెలంగాణ రాష్ట్ర సూపర్ డెంట్ సయ్యద్ ఉస్మాన్ అలీ కి వినతిపత్రం అందచేసిన నాయకులు ప్రజాగొంతుక,చౌడాపూర్:




శనివారం రోజున వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ట్యాక్ బండ్ బిఆర్కె భవన్ లో వన్ మెన్ ఎస్సి కమిషన్ తెలంగాణ రాష్ట్ర సూపర్ డెంట్ సయ్యద్ ఉస్మాన్ అలీ కీ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్టంలో ఎస్సి,ఎస్టి ల జనాభా ప్రకారం రిజర్వేషన్ కోటను పెంచాలనీ అదేవిదంగా ఐక్యత తో రాజ్యదికరం దిశగా ముందుకు పోవాలని సూచించడం జరిగింది.మెజారిటీ ఎస్సి,ఎస్టి రాష్ట్రలలో వర్గీకరణ ను పూర్తిగా వెతిరేకిస్తున్నాయని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు రాజు, రాజ్ కుమార్,పరిగి డివిజన్ సలహాదారులు బి. పోచయ్య, జిల్లా సలహాదారులు దరూర్ అంజయ్య,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 19న పరేడ్ గ్రౌండ్ నందు దివ్యాంగుల ఆట పోటీల నిర్వహణ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్ నందు నవంబర్ 19న దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులకు పరుగు పందెం ,షార్ట్ పుట్ , చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బదిరులకు పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.10 నుంచి 17 సంవత్సరాలలోపు వయసు గల దివ్యాంగులకు ఒక కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాలకు వయసు గల దివ్యాంగులకు మరో క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు నవంబర్ 19న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్ నందు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బోనాల మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలో మరియు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణము బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కంఠమహేశ్వర స్వామి సురమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ ఆదేశానుసారం నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి గారి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని.41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ "లిఎండీ యూసుఫ్ (తబ్బు)"పార్టీ కార్యకర్తలను శ్రేణులను కోరారు. అనంతరం యూసఫ్(తబ్బు) మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేసే దిశగా పార్టీ క్యాడర్ సమన్వయంతో పని చేసి బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కలకోట్ల యాకూబ్ మరియు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజాగొంతుక,చౌడాపూర్:





చౌడపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామ బి.ఆర్.ఎస్ కార్యకర్త బంగారంపల్లి కేశవులు మాతృమూర్తి శుక్రవారం రోజున సాయంత్రం మరణించడం జరిగింది.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న పరిగి మాజీ శాసనసభ్యులు మహేష్ రెడ్డి శనివారం రోజున బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రాందాసు నాయక్,మఠం రాజశేఖర్,గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నయ్య,శంకర్,ఎర్రవాపు వెంకటయ్య,సక్కిల నరసింహులు,సుధీర్,సాయి, విజయ్ కుమార్,మాసయ్య,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన కొత్త కళ్యాణ్రావు



ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/నవంబర్ 16:-

చిన్నంబావి మండలం లోని పెద్ద దగడ, చిన్న దగడ, మియ్యాపూర్, గ్రామాలలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మండల పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మండల పార్టీ నాయకులు బీచ్పల్లి యాదవ్, ఈదన్న యాదవ్, మండల యువ నాయకులు తేజారెడ్డి, మహిళా సమాఖ్య అధికారులు డిపిఎం భాషా నాయక్, ఏపిఎం మద్దిలేటి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, గ్రామ నాయకులు జ్యోతి గౌడ్, శివుడు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటాం ధర్మ సమాజ్ పార్టీ

సిగ్గు లేదా రేవంత్ రెడ్డి మీరు ఏ మొహం పెట్టుకొని వరంగల్ కు వస్తారు...?
మీ వరంగల్ పర్యటనను అడ్డుకుంటాం...! ధర్మ సమాజ్ పార్టీ వార్నింగ్...!
ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:





ఈ రోజు వరంగల్ జిల్లాలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించిన అనంతరం 5 న్యాయాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్ మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కొనసాగించకుండా ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నదని ఇప్పటికయినా ప్రజలకు కావాల్సిన ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అనే ఈ అయిదు న్యాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు...లిడిఎస్పీ జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఏ మొహం పెట్టుకొని వరంగల్ కు వస్తున్నారో ప్రజలకు చెప్పాలని, వరంగల్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, ఇప్పటి వరకూ కూల్చిన జైలు స్థలంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి ఎందుకు నిర్మాణం పూర్తి కాలేదో సమాధానం చెప్పాలని అన్నారు, పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తూ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఎందుకు వచ్చారో, మరియు స్పెషల్ గా మీ సామాజిక వర్గం పెళ్లిళ్లకు వచ్చే సమయం దొరుకుంది కానీ ప్రజల బాగోగులు మరియు వరంగల్ అభివృద్ధి పనులు చూసే సమయం దొరకట్లేదా అని ఎద్దేవా చేసారు...లి వరంగల్ జిల్లా లో ఒక్క మోరీ కట్టి ప్రారంభిస్తా అని వస్తున్నారు... మా వరంగల్ స్మార్ట్ సిటీ లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఎక్కడ పూర్తి చేశారో సమాధానం చెప్పాలని, కాకతీయ యూనివర్సిటీ కి ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని అన్నారు...లిఔటర్ రింగ్ రోడ్ మరియు ఇన్నర్ రింగ్ రోడ్ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో సమాధానం చెప్పిన తర్వాతే వరంగల్లో అడుగు పెట్టాలని అన్నారు. మరియు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు లేని విషయం మీకు తెలీదా...? ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు మూత్రశాలలు లేని విషయం మీకు తెలీదా...?లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆస్తులు అమ్మి మరీ లక్షలకు లక్షలు బిల్లులు కట్టి మరణించే విషయం మీకు తెలీదా...? వరంగల్ యువత ఉన్నత చదువులు చదివి ఉపాధి అవకాశాలు లేక, భారీ మరియు కుటీర పరిశ్రమలు లేక రోజు వారీ కూలీలుగా మారి సాయంత్రం కాగానే వైన్స్ ల్లో, బార్లల్లో, బెల్ట్ షాపుల్లో తాగి మద్యం మత్తులో తూలుతున్న విషయం మీకూ తెలీదా...? మరియు యువత పాన్ షాపుల్లో గంజాయికి అలవాటై మత్తులో అల్లర్లకు దిగి కేసుల పాలవుతున్న విషయం మీకు తెలీదా ... ఇప్పటికైనా మీ పోలీసులతో గంజాయిని అరికట్టండి, బెల్ట్ షాపులలో కల్తీ మద్యం అరికట్టండి, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పివ్వండి అని ప్రసాద్ డిమాండ్ చేసారులి ఈ కార్యక్రమంలో డిఎస్పీ వర్ధన్నపేట ఇన్చార్జి రొడ్డ మురళీ కృష్ణ, ఇల్లందుల సుమన్, మంతెన బాబు, దీక్షిత్, డాక్టర్ బాస నరహరి, సామాజిక వేత్త మేరుగు సాంభయ్య, బిట్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి కలెక్టర్.

మెదక్ డిగ్రీ కాలేజ్ గ్రూప్3 ఎగ్జామ్.
ప్రజాగొంతుక న్యూస్( మెదక్ ప్రతినిధి)





చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్మెదక్ డిగ్రీ కాలేజ్ గ్రూప్ -03 ఎగ్జామ్ ఎగ్జామ్ హాల్ సీసీ కెమెరాస్ పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గ్రూప్ -3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం స్థానిక మెదక్ డిగ్రీ కళాశాల లో, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కు గ్రూప్ -3 శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ -3 పరీక్షలను సమన్వయంతో, సజావుగా నిర్వహించాలని , ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా సమన్వయంతో ఈ నెల 17,18 తేదీలలో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షలను సజావుగా నిర్వహించాలని తెలిపారు.19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు మెదక్ సబ్ డివిజన్- 12 పరీక్షా కేంద్రాలు నిర్వహించగా, తూప్రాన్ సబ్ డివిజన్లో -07సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు,తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధన ప్రకారం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, విమర్శలకు తావివ్వకుండా అభ్యర్థులను పరీక్ష హాలులోకి తనిఖీ చేసి పంపించాలని తెలిపారు,అభ్యర్థుల అటెండెన్స్ ఆరోపణలకు తావివ్వకుండా చూడాలని తెలిపారు,అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్, ఆన్లైన్ అటెండెన్స్ లో వ్యత్యాసం రాకుండా నిర్వహించాలని అన్నారు,అభ్యర్థుల వెంట సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జస్ లను పరీక్ష కేంద్రాలకు తీసుకరాకూడదని తెలిపారు. ప్రతీ సెంటర్ ముందు సెంటర్ పేరు, సెంటర్ కోడ్, లు తెలిపేవిధంగా ఫ్లెక్సీ లను ఏర్పాటుచేయాలని తెలిపారు,ప్రతీ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, మెడికల్ కిట్ తో పాటు వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేపట్టడం జరుగుతుందని తెలిపారు,అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2 గంటలకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు,ఈ శిక్షణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజ్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

గ్రూప్ -03 ఎగ్జామినేషన్ సెంటర్స్
మెదక్-12
నర్సాపూర్-03
తూప్రాన్ -02
రామాయంపేట-02
మొత్తం 19 సెంటర్లు
గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు-5867

## జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్త్,పరీక్ష కేంద్రాల దగ్గర 163 (144 సెక్షన్) అమలు.

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్.
ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)



పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు, ఎలక్ట్రానిక్ వాచ్లకు అనుమతి లేదు.ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదు.జిల్లా ఎస్పీ శ్రీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్.నేటి నుండి 17, 18వ తేదీలలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-%3 పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లాలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ గారు తెలియజేయడం జరిగింది. గ్రూప్-%×××% సర్వీసెస్ పరీక్షల కోసం జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయి. మొత్తం జిల్లాలో 5867 మంది పరీక్షకు హాజరుకానున్నారు.లిఅందుకు గాను పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దు. జిరాక్స్ సెంటర్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. మొత్తం జిల్లాలో 200 మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింద. ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారు అని ఎస్పీ తెలిపినారు,పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద (144 సెక్షన్) 163 %దీఛీ% సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు,గ్రూప్-%×××% సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన, నియమ,నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని,అభ్యర్థులకు సూచనలుపరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 08.30 నుండి 09:30 గంటల నుండి ఉదయం సెషన్కు మరియు మధ్యాహ్నం 01.30 నుండి 02:30 వరకు మధ్యాహ్నం సెషన్కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని, ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు,ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు,అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు,అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు,ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు, ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, ఎలాంటి వాచ్ లు, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు,ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు, తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు,పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది,అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్



ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలంలోని మందిపాల్ గ్రామంలో బంగారం పల్లి వసంత అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ వార్తను తెలుసుకున్న చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ శనివారం రోజున వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పిఎసి ఎస్ మండల వైస్ చైర్మన్ నాగరాజు, సంటి యాదయ్య,పుల్లప తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తాం

/విద్యాశాఖ సమీక్షలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యాశాఖకు చెందిన డీఈవో, ఎంఈఓ లు, విద్యా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సమావేశంలో మండలాల వారిగా ఎన్ని పాఠశాలలు ఉన్నాయి వాటిలో విద్యార్థుల సంఖ్య ఎలా ఉంది, మౌలిక సదుపాయాలు ఏ రకంగా ఉన్నాయి, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో రోజురోజుకు విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలు తదితర అంశాలపై చర్చించారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధనతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కూడా చేపడితేనే ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెరుగుతుందని సూచించారు.ప్రభుత్వ పాఠశాలను పటిష్టం చేయడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఒకే కాంపౌండ్ లో చదివే విధంగా మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తానని, దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. మొదటి విడతగా 30 నుండి 40 ప్రభుత్వ పాఠశాలల ను మెరుగైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లేకపోవడం వల్ల గ్రామంలో కూలి చేసుకునే పేదవాడు తమ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్లకి పంపిస్తున్నాడని తమ సంపాదనలో 80 శాతం పిల్లల చదువుకు ఖర్చు చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని అధికారులను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి తో పాటు, వివిధ మండలాల నాయకులు, నల్గొండ జిల్లా డిఈఓ బిక్షపతి, చండూరు, మునుగోడు, నాంపల్లి, మర్రిగూడ, గట్టుపల్ మండలాల ఎంఈవోలు, కాంప్లెక్స్ ల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# మరో పోరాటానికి మాదిగ జర్నలిస్టు సిద్ధం కావాలి : జాతీయ నాయకులు సుంచు అశోక్

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి :



ఉమ్మడి వరంగల్ జిల్లా %వీజీఖీ% సన్నాహిక సమావేశం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నేరెళ్ల వేణుమాధవ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జోగుల కుమారస్వామి అధ్యక్షతన సన్నహిక సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి %వీజీఖీ% జాతీయ నాయకులు సుంచు అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం సుప్రీంకోర్టులో జరిగిన చర్చల అనంతరం %ూదీజణ% వర్గీకరణ అంశాన్ని పూర్తిగా రాష్ట్రాలకు అప్పగించిందన్నారు. అసెంబ్లీలో రెండు సభలో సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ మొట్టమొదటిగా తెలంగాణాలో అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ మరొక కమిటీ వేసి కాలయాపనచేస్తున్నారన్నారు. దీని ద్వారా ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న మాదిగ ఉపకులాల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికీ ఇంకా మాదిగలను మోసం చేయాలని పాలకవర్గాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. దానిలో భాగంగానే మాదిగ జర్నలిస్ట్ ఐక్యతతో ముందుకు పోవాలని ప్రతి జిల్లా, నియోజకవర్గం స్థాయి కమిటీలను మరియు నియోజకవర్గ ఇంచార్జ్ను నియమించాలని జర్నలిస్ట్ ల రాష్ట్ర సదస్సును విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో %వీజీఖీ% రాష్ట్ర నాయకులు జిల్లా రమేష్ బాబు, ములుగు జిల్లా అధ్యక్షులు సుంచు రవి, వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి మోరళి, కార్యదర్శి వేల్పుల నాగరాజు, హన్మకొండ జిల్లా కార్యదర్శి సదరం రామారావు,

# డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే

మాలల సింహగర్జనను జయప్రదం చేయండి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ మేక వెంకన్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: డిసెంబర్ 1న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జనకు భారీ ఎత్తున మాలలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్, జిల్లా ఇంఛార్జీ మేక వెంకన్న, పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం సింహ గర్జనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు బిజెపి మనవాద తీర్పు అని 30 సంవత్సరాలుగా మాలలపై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు. మాలల ఆత్మగౌరాన్ని చాటడానికి ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ప్రతి మాల ఇంటికొకరు, గ్రామానికి ఒక వాహనం చొప్పున, మేధావులు, ఉద్యోగులు, తరలివచ్చి, విజయవంతం చేయాలని కోరారు. మాల సంఘాలన్నీ సంఘటితమై నిర్వహించే ఈ సభ లో తమ సత్తా చాటాలని పేర్కొన్నారు. దళితుల్ని విచ్ఛిన్నం చేసే కుట్రను పాలకులు మానుకోవాలని హితవు పలికారు. ఈ మాలల సింహ గర్జనకు మాల ప్రముఖులు గడ్డం వివేక్, నాగరాజు,మేడి సత్యం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి, చెన్నయ్య, రాష్ట్ర కన్వీనర్ డి, సర్వయ్య తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ తాళ్లపల్లి రవి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసెఫ్, జిల్లా కన్వీనర్ చందాదాస్, కో కన్వీనర్ గాజుల రంబాయమ్మ, వల్ల మల్ల ప్రకాష్, మద్దూరి కుమార్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అనుములపురి రామకృష్ణ, బొల్లెద్దు మహేందర్, అనుముల పురి బోస్,కూరపాటి విజయ్, చింతమల్ల జ్యోతి, చెవుల రమణ, గంధమల్ల విజయకుమార్, కట్ల విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ వాస్తవ పరిస్థితిని తెలుసుకోండి

మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలి మూసీ ప్రక్షాళనకు సహకరించండి
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకే బీజేపీ బస్తీ నిద్రకు పిలుపునిచ్చిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి ఆరోపించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అక్కడి ప్రజలతో కలిసి నిద్రించి, వారితో భోజనం చేసి యోగక్షేమాలు తెలుసుకుని వస్తే తప్పు లేదని.. కానీ ప్రభుత్వం కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవద్దన్నారు. ప్రధాని మోదీ సబర్మతి, గంగా రివర్ ఫ్రంట్ ప్రక్షాళన చేసినప్పుడు మీరు ఎలాగైతే సహకరించారో. మూసీ ప్రక్షాళనకు కూడా సహకరించాలని కోరారు. దక్షిణ భారతదేశాన్ని కూడా గుజరాత్ మోడల్ లాగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలన్నారు.మూసీపై బీఆర్ఎస్, బీజేపీ దోస్తీ నడుస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి అన్నారు. 'కిషన్ రెడ్డి .. మా ఛాలెంజ్ ఒక నైట్ కాదు మూడు నెలలు. మూసీ అనేక వర్గాల సమస్య.. దశాబ్దాల నుంచి మూసీ కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు.నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి. దీనిపై బీజేపీ రాజకీయం చేయొద్దు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల ను కేటాయిస్తున్నం. సబర్మతి కోసం మీ ప్రభుత్వం వేలాది మందిని ఖాళీ చేయించలేదా? ఢిల్లీలో ప్రధాని మోదీ ఇంటి ముందు కిషన్ రెడ్డి పడుకొని మూసీ ప్రక్షాళనకు నిధులు తీసుకురావాలి' అని సూచించారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను ముందుగా ఆసుపత్రికి వచ్చేలా చూడాలిఎన్.సి.డి సర్వే తీరును ఎం.ఎల్.హెచ్.పి లు పర్యవేక్షించాలిటి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే, డయాగ్నొస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టీబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి ముందస్తుగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్.సి.డి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని, ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ఎం.ఎల్.హెచ్.పిలు ఎన్.సి.డి సర్వే తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే రోగులకు డయాగ్నొస్టిక్ హబ్, వైద్య పరీక్షలు నిర్వహించి తొలి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రులలో పాలేటివ్ కేర్ కింద అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందించాలని అన్నారు. టీబీ కేసుల నియంత్రణ అంశంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జూలై నుంచి 36 మంది గుండె జబ్బులు గల చిన్నారుల గుర్తింపు
26 మంది చిన్నారులకు చికిత్స పూర్తి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్.బి.ఎస్.కే ద్వారా జూలై నెల నుంచి జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహించిన మెడికల్ క్యాంపు ల ద్వారా 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు 19 మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ, 3 చిన్నారులకు మెడికల్ మేనేజ్మెంట్, 4 చిన్నారులకు రివ్యూ ద్వారా మొత్తం 26 మంది చిన్నారులకు వైద్య చికిత్స పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో మరో 4 చిన్నారులకు చికిత్స జరుగుతుందని, వారం రోజులలో 2 చిన్నారులకు అడ్మిట్ చేస్తామని, కార్డియాక్ క్యాంపు కోసం 1 చిన్నారి ని కూడా త్వరలోనే అడ్మిట్ చేస్తారని, మిగతా 3 రినీ ఆపరేషన్ కోరకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.గుండె జబ్బు గల చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తూ వారి ప్రాణాల సంరక్షణకు జిల్లా తరఫున సంపూర్ణంగా కృషి చేస్తున్నామని వీటికి కృషి చేసినా జిల్లా వైద్య అధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఆర్.బి.ఎస్. కె. ప్రోగ్రాం అధికారి డా. కిరణ్ కుమార్ నీ, ఆర్బి.ఎస్.కే. మొబైల్ హెల్త్ టీమ్స్ నీ అభినందిస్తున్నామనీ జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రామగుండం కార్పొరేషన్ లో నూతన వాహనాలను ప్రారంభించిన...

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## - ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన పారిశుధ్య వాహనాలు సామాగ్రిని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేసేందుకు కోటి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి 5 ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, 8 ఇతర భారీ వాహనాలు, 70 ట్రిబుల్ లిట్టర్ బిన్స్, 100 రెండు చక్రాల బారోలను ప్రారంభించుకున్నామని కలెక్టర్ తెలిపారు.కార్పొరేషన్ పరిధిలో నూతనంగా కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు, సామాగ్రి వినియోగిస్తూ నగరం పరిధిలో పారిశుధ్య నిర్వహణ పెంచాలని అన్నారు. మన నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సిం గ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య విభాగం బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రామగుండం నగరం శుద్ధిగా మార్చేందుకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేశామని అన్నారు.గతంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో నగరంలో స్పష్టమైన మార్పు తీసుకువస్తామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా చాలా అవసరమని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని, అధికారులతో సహకరించాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే పారిశుధ్య సిబ్బందితో పాటు మనము మన వంతు పాత్ర పోషించాలని అన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకునే విధంగా నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, బయట చెత్త వేయకుండా సంబంధిత సిబ్బందికి మాత్రమే అప్పగించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిడెంట్ చేసిన షిఫ్ట్ డిజైర్ కారును పట్టుకున్న పెద్దపల్లి పోలీసులు...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి పట్టణంలో మొన్న మంగళవారం జరిగిన సంఘటన ఉదయం అందాద 4.30 గంటలకు రంగంపల్లి ఆర్ఆర్. ఫంక్షన్ హాల్ నందు కూలి పని ముగించుకుని నడుచుకుంటూ ఉదయ నగర్ లోని తమ ఇంటికి వెళుతున్న కుక్క అమృత, కుక్క భాగ్య, కుక్క పద్మ, కుక్క కాంతమ్మ అను నలుగురు మహిళలను పెద్దపల్లి ఆదర్శనగర్ సమీపంలో వెనుక నుండి గుర్తుతెలియని కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టి పారిపోగా కుక్క అమృత, కుక్క భాగ్య లకు తీవ్ర రక్త గాయాలు అయి అక్కడికక్కడే మరణించినారు కుక్క పద్మ, కుక్క కాంతమ్మ లకు గాయాలు కాగా అమృత భర్త ఫిర్యాదు మేరకు పెద్దపెల్లి ఎస్సై .లక్ష్మణరావు కేసు నమోదు చేసి, పెద్దపెల్లి ఏసిపి జి.కృష్ణ ఆదేశానుసారం క్రైమ్ వెహికల్ గురించి మూడు బృందాలను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయనైనది. ఆ తదుపరి విచారణలో భాగంగా కేసును పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్ దర్యాప్తు చేపట్టి నమ్మదగిన సమాచారం మేరకు నిందితులు ఆక్సిడెంట్ చేసిన షిఫ్ట్ డిజైర్ కారును అప్పన్నపేట గ్రామం లో దాచి సాక్షాధారాలను మార్చే ఉద్దేశంతో కారును బాగు చేసుకోవడానికి అక్కడినుండి తీసుకు వెళుతున్నారని తెలిసి శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు అప్పన పేట శివారులో నిందితులైన పోతారం గ్రామానికి చెందిన డ్రైవర్ ఏ 1. చల్ల పవన్ కళ్యాణ్,కారు ఓనర్ ఏ 2. చల్ల శ్రీనివాస్,స్విఫ్ట్ డజిర్ కారు యుక్తంగా పట్టుకున్నారు. కేసును ఛేదించిన సీఐ. ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు, సిబ్బందిని పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ అభినందించడం జరిగిందని తెలిపారు.

## పద్మశాలి సంఘం అభివృద్ధికి మరింత కృషి చేస్తా.




ప్రజా గొంతుకప్రతినిధి బచ్చన్నపేట మండలం.

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గ కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన బచ్చన్నపేట పద్మశాలి సేవా సంఘం శాశ్వత అధ్యక్షులు మచ్చ నరేందర్ ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, వారికి నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని రాష్ట్ర కార్యదర్శి అయినటువంటి మచ్చ నరేందర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, బచ్చన్నపేటకు చెందినటువంటి పద్మశాలి నాయకులు మచ్చ నగేష్, వేముల బాలరాజు, కృష్ణమూర్తి ,గణపురం వెంకటేష్, వేముల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : రామగుండం జనరల్ ఆస్పత్రిలో చేపట్టిన రెనోవోయేషన్స్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామగుండం వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలో రోగులతో ఆసుపత్రి సిబ్బంది ప్రవర్తించే తీరు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని లేబర్ రూమ్, ఎం.ఐ.సి.యూ, నూతనంగా ఆసుపత్రి ప్రాంగణంలో వేస్తున్న రోడ్డు నిర్మాణ పనులను, నూతన నర్సింగ్ కాలేజ్ కోసం ప్రతిపాదించిన భవనాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ హెచ్.ఓ.డి డాక్టర్ అరుణ, ఆర్ఎంఓ అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

# కావేరి సీడ్ పెట్టండి అధిక లాభం పొందండి

## అధిక దిగుబడి తీసిన రైతులకు ఘన సన్మానం.










ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :కావేరి సీడ్ లో అధిక దిగుబడి తీసిన రైతులకు ఘన సన్మానం చేశారు ఓదెల మండలంలోని మడక గ్రామంలో కావేరి సీడ్ వారి ఆధ్వర్యంలో రైతులతో కలిసి సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా కావేరి సీడ్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి సుమన్ రావు మాట్లాడుతూ, కావేరి సీడ్ మేల్ ఫిమేల్ పెట్టిన రైతులకు అభినందనలు తెలుపుతూ ముఖ్యంగా మడక గ్రామంలో కావేరి సీడ్ వారి మేల్ ఫిమేల్ పెట్టిన రైతులు అధిక దిగుబడితో మంచి లాభాలు పొందుతున్నారని అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రం తో పాటు వివిధ రాష్ట్రాలలో 1 లక్ష 75వేల ఎకరాలలో కావేరి సీడ్ కు సంబంధించి వరి మేల్ ఫిమేల్, మక్కలు, పత్తి పంటలు రైతులు వేస్తున్నారని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్రలో వరి మెయిల్ ఫిమేల్ సుమారు 45 వేల ఎకరాలలో రైతులు సాగు చేసి అధిక లాభం పొందుతున్నారని వారన్నారు అదేవిధంగా మా కావేరి సీడ్ కంపెనీ కంటే ఎక్కువ డబ్బులు ఇస్తానని ఎన్నో కంపెనీలు రైతులకు చెప్తున్నారని వాటిని నమ్మకుండా మంచి పంట వచ్చే కావేరి మేల్ ఫిమేల్ సీడును పెట్టాలని అదేవిధంగా మీకు అందుబాటులో ఉండే ఆర్గనైజర్ ను ఎన్నుకొని మంచి దిగుబడి ఎకరాకు 13 నుండి 15 క్వింటాళ్ల వరి పండించి అధిక లాభం పొందాలని కావేరి సీడ్ వారి మెయిల్ ఫిమేల్ రకాలు పెట్టి రైతులు అధిక దిగుబడి పండించి లాభాలు పొందాలని వారన్నారు ఈ సందర్భంగా కావేరి సీడ్ మేల్ ఫిమేల్ వరి పెట్టి ఒక్క ఎకరానికి సుమారు 16 క్వింటాళ్ల ధాన్యా%శీ% పండించిన రైతు చల్ల మల్లేశంను శాలువాతో ఘనంగా సన్మానించి శక్తి సార్జింగ్ పంపు అందజేసినారు అలాగే చర్ల శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి రైస్ కుక్కర్ అందజేసినారు ఈ కార్యక్రమంలో కావేరి సీడ్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి సుమన్ రావు డిప్యూటీ జనరల్ మేనేజర్ పి తిరుపతిరావు కంపెనీ ఆర్గనైజర్ గోపు నారాయణరెడ్డి రైతులు నోముల ఇంద్రారెడ్డి, నోముల నరోత్తం రెడ్డి, చల్ల చంద్రం నోముల సాగర్ రెడ్డి పేరవీణ శ్యామ్ రెడ్డి రజనీకాంత్ నేదునూరి శ్రీనివాస్ అనంతరావు జలపతి శ్రీధర్ తదితర రైతులు పాల్గొన్నారు.

## విజ్ఞాన సందర్శనకు వెళ్లి వచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించిన...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : విజ్ఞాన సందర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని, కొత్త అంశాలను ఆలోచించడం నేర్చుకోవడం పట్ల పిల్లల ఆసక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి విజ్ఞాన సందర్శనకు వెళ్లిన పిల్లలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ- హబ్, టీ వర్క్స లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలని కోరికను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.సురేంద్ర ప్రసాద్, టీచర్లు లక్ష్మణ్ ,మంజుల రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నూతనంగా నియామకమైన బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు, జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూజల పేరుతో బురిడీ కొట్టించి 55 లక్షల రుపాయలు స్వాహా..

## అరెస్టు చేసి సొత్తు రికవరి చేసిన పోలీసులు...







ప్రజా గొంతుక జనగామ జనగామ :ప్రజల నమ్మకాలు, బలహీనతలను ఆసరాగా చేసుకుని పబ్బం గడుపుకునేవాళ్లకు కొదవలేదు. ప్రజల బలహీనతను లక్ష్యంగా చేసుకుని, పూజ, హెూమం పేరిట వారి నుంచి డబ్బు, విలువైన నగలు లూటీ చేస్తున్నారు. అవి చేతిలో పడగానే మటుమాయం అవుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే మరొకటి చోటు చేసుకుంది. మాయ మాటలు చెప్పి దగ్గర డబ్బులు తీసుకొని ఉడాయించారు. జనగామ జిల్లాలో దోష నివారణ కోసం పూజలు చేస్తామని నమ్మించి ఓ ఇంట్లో నుండి 55లక్షలు రూపాయలు కాజేసిన సంఘటన జనగామ జిల్లాలో చోటుచేసుకోవడం కలకలం సృష్టించింది.జనగామ పట్టణం బీరప్ప గడ్డకి చెందిన (నిఖిల్)బాధితుల బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు జనగామ పోలీసులు, తమ బందువులు ఇంట్లో దోషం ఉందంటూ బనోత్ నాగదేవి (హిజ్రా)ఇల్లందు గ్రామనివాసి పూజలు నిర్వహిస్తే దోషం పోతుందని చెప్పడంతో, వారి మాటలు నమ్మరు అని వారికి విడతలవారీగా పూజలు నిర్వహించడానికి డబ్బులు లక్షలు ఇచ్చారు.కొద్దిరోజుల తర్వాత, బాధితులు ఎలాంటి దోష నివారణ జరగలేదంటూ హిజ్రాను గట్టిగా ప్రశ్నించే సరికి కేరళలో ఉన్న మా గురువు వద్దకు వెళ్లి వస్తానని చెప్పిన హిజ్రా, అటే వెళ్లి ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో పోలీసులను ఆశ్రయించానని తెలిపారు.పోలిసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. వారి నుండి డబ్బులు బంగారం ప్లాట్ పేపర్స్ తో సహా రికవరీ చేసినట్లుగా తెలిపారు.